



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

గురువారం | 26 ఫిబ్రవరి 2026

పేజీలు 8





## మూతపడ్డ గ్రామ సచివాలయం

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల పరిధిలోని గల నందలూరు 2 సచివాలయం బుధవారం తాళాలు వేసి ఉండడం తో ప్రజలు అవాక్వాయారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు తెరవాల్సిన కార్యాలయం 11 గంటలు అయిన తెరవక పోవడం తో కార్యాలయం లో పని కోసం వచ్చిన ప్రజలు తిరిగి వెళ్లిపోవడం జరిగింది.

మిగతా 2లో






## 15వేల మంది శిష్యులు భక్తులకు ఏర్పాట్లు ...!

**-మఠాధిపతిని కలిసిన ప్రముఖులు..**

**-వసతి కోసం లాడ్జిలు అన్నదాన సత్రాలు సిద్ధం..**

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** బుధవారం బ్రహ్మంగారిమఠంలో భక్తులకు కందిమల్లయ్య పల్లె పుర ప్రజలకు పండుగ రోజే. నాలుగేళ్లుగా మఠాధిపతి లేక అధికారుల పాలనలో కొనసాగిన బ్రహ్మంగారిమఠం ఎట్టకేలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు వీరధర్మజ వెంకటాద్రి స్వామిని 12వ మఠాధిపతిగా నియమించారు. మఠం ఆస్థాన సిద్ధాంతులు మఠం పెద్దలు కలిసి రేపు 26వ తేదీన మఠాధిపతి పట్టాభిషేక మహోత్సవం జరిగేలా నిర్ణయించారు. దీంతో బ్రహ్మంగారిమఠంలో రెండు రోజులుగా పట్టాభిషేకానికి సంబంధించిన కార్యక్రమం మొదలైంది. బుధవారం సింహాసనం పై ఆశీనులై కిరీటము ధరించి మొదటిసారిగా భక్తులకు పుర ప్రజలకు దర్శనమివ్వను న్నారు 10 నుంచి 15 వేల మంది ఈ మహా కార్యక్రమానికి రానుండ డంతో మఠం యాజమాన్యం విస్తృత ఏర్పాటు చేసింది. ఇప్పటికే కొన్ని పాఠశాలలు పట్టాభిషేకం మహోత్సవం

మిగతా 2లో

## అశేష జనవాహిని మధ్య వైఎస్ జగన్

**- భారీగా తరలి వచ్చిన అభిమానులు**

**- ప్రతి ఒక్కరితో అప్యాయత పలకరింపు**

**- విజయవంతంగా ముగిసిన రెండు రోజుల పర్యటన**

**వేంపల్లె మేజర్ న్యూస్:** జగన్ అంటే జనం.. జనం అంటే జగన్ అనే వాస్తవికతను మరోసారి గుర్తు చేసింది. వైఎస్ఆర్సీపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటన బుధవారం విజయవంతంగా ముగిసింది. మొదటి పులివెందులలోని ప్రత్యేక క్యాంప్ కార్యాలయంలో ప్రజలతో మమేకమై ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు వైఎస్ జగన్. అలాగే వేంపల్లె మండలం, నందిపల్లి గ్రామంలో దాదాపు రూ.6 కోట్లతో నూతనంగా నిర్మించిన శ్రీనందీశ్వర ఆలయం విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో రెండో రోజు పాల్గొన్నారు. దీంతో తమ అభిమాన నాయకుడిని చూసేందుకు, పలకరించేందుకు భారీ సంఖ్యలో అభిమానులు, సామాన్య ప్రజలు ఎగబడ్డారు. నందిపల్లి గ్రామ దారిపొడవును పూలవర్షం, గజమాలతో వైఎస్ జగన్ ని స్వాగతం పలికారు. అశేష జనవాహిని మధ్య వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరిని పలకరి స్తూ తన అప్యాయతనుచాటారు. పెద్ద సంఖ్య లో సామాన్య ప్రజలు, అభిమా నులు వైఎస్ జగన్ని కరచాలనం చేసి సంతో షాన్ని వ్యక్త పరి చారు.



## పారదర్శకంగా ఇంటర్ పరీక్షలు జరిగేలా చర్యలు

**- ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద144 సెక్షన్ అమలు**

**- విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం**

**- ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికతనికి చేసిన ఎస్పీ ధీరజ్ కులిబిల్లి**

**సంబేపల్లి మేజర్ న్యూస్:** పారదర్శకంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అందుకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. బుధవారం సంబేపల్లి మండలం ఎర్రగుంట్ల సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న తీరును పోలీస్ బందోబస్తును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలన్నా రు. పరీక్ష కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా లేకుండా చూడాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు



మిగతా 2లో




## దారుస్సలాం స్కూల్ విద్యార్థులకు ఐఐటిలో ర్యాంకులు

**కడప టౌన్, మేజర్ న్యూస్:** నగరంలోని బిల్డప్ సర్కిల్ దగ్గర ఉన్న దారుస్సలాం ఇస్లామిక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఐఐటి లో ఉత్తమ టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ మొహమ్మద్ దస్తగీర్, ప్రిన్సిపాల్ షేక్ మొహమ్మద్ రిజ్వాన్ మాట్లాడుతూ హైదరాబాబాద్ లొని బషీర్ బాగ్ లో అపెక్స్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాన్ క్లావ్ 2026వ కార్యక్రమంలో భాగంగా అపెక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాక్స్ అండ్ సైన్సెస్ వారి తరఫున ఐఐటి లో దారుస్సలాం స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న సయ్యద్ బల్కీస్ ఫాతిమా కు రాష్ట్ర మూడవ ర్యాంక్ గా నిలిచిందని, అదే కాకుండా 8వ తరగతి వఫీఉల్లా బక్తియారి, 7వ తరగతి ఎస్ జోహాకు రాయలసీమ జోన్ లో 2వ ర్యాంక్ లను సాధించిన వారికి హైదరాబాద్ లోని ప్రముఖులు కృష్ణ చైతన్య రెడ్డి, కడియాల ప్రభాకరరావు చేతుల మీదుగా మెమంటో, సర్టిఫికెట్లు, మెడల్స్ అందుకోవడం జరిగిందన్నారు. అలాగే దారుస్సలాం స్కూల్ కు బెస్ట్ స్కూల్ అవార్డు వచ్చిన సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ మొహమ్మద్ రిజ్వాన్ అవార్డును అతిధుల చేతుల మీదుగా అందుకున్నారు. ఐఐటి లో ఉత్తమ ర్యాంకులు సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## పారదర్శకంగా ఇంటర్ పరీక్షలు జరిగేలా చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**తీసుకున్నట్లు తెలిపారు. విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులకు పరీక్షా సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15వేల మంది శిష్యులు భక్తులకు ఏర్పాట్లు ..!

**(మొదటి పేజీ తరువాయి)**విద్యార్థులు తిలకించేందుకు వీలుగా సెలవులు ప్రకటించారు భోజన వసతి సదుపాయాల కోసం అన్ని అన్నదాన సత్రాలను లాడ్జిలను యాజమాన్యం తీసుకుంది ఆర్యవైశ్యులు మఠం వచ్చే భక్తుల కోసం 70 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు బ్రహ్మంగారిమఠం వైద్య సిబ్బంది డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రాంగణం వద్ద ఏర్పాటు చేశారు. కడప జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవింద్ రెడ్డి మాజీ డిసిసి బ్యాంక్ చైర్మన్ ఇరగం రెడ్డి తిరుపాలరెడ్డి పట్టాభిషేకంలో భాగంగా యాగశాల వద్ద మఠాధిపతి వీరధర్మజ వెంకటాద్రి స్వామిని బుధవారం కలిసి వెళ్లారు. తెలంగాణ కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి వీఐపీలు వీవీఐపీలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు వీరికి ప్రత్యేకమైన ఏర్పాట్లను కూడా చేశారు కార్యక్రమ ఏర్పాట్లను మఠం మేనేజర్ ఈశ్వర చారి పి పి ఎన్ ప్రసాద్ మఠాధిపతి సోదరులు పర్యవేక్షించారు.

## మూతపడ్డ గ్రామ సచివాలయం

**(మొదటి పేజీ తరువాయి)** ప్రస్తుతం పరీక్షల సమయం కావడం , వారికి కలిసిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం వచ్చిన వారికి నిరాశే మిగిలింది. గ్రామానికి సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ కార్యాలయానికి రావాలంటే ఆటో పట్టుకొని రావాలి వారికి 100 రూపాయలు చెల్లిస్తే వాస్తారు, అలా వచ్చిన ఈ కార్యాలయం లో సిబ్బంది ఉంటారో, ఉందరో నమ్మకం లేదు. మండల ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న టైం కి సిబ్బంది రాకపోవడం ఏమిటో..? అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల నందు పని చేసే వారు 15 కిలోమీటర్ ల పరిధిలో ఉండాలని ఆర్డర్ ఉన్న వాటిని తుంగ లో తొక్కేశారు. సిబ్బంది తమ కార్యకలాపాలకు అట్టంకం కలగ కుండా వారికి నచ్చిన సమయానికి రావడం, నచ్చిన సమయానికి వెళ్ళడం జరుగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. కార్యాలయ సిబ్బందికి ఫోన్ చేసే అడిగితే సర్వే చేస్తున్నాము అని సమాధానం చెప్పడం మామూలుగా మారింది. సంవత్సరం పొడుగునా సర్వే చేస్తూ ఉంటే ప్రజల అవసరాలకు పని చేసే వారు లేకపోవడం ఆశ్చర్యం కలుగ మానదు.**ఎంపిడివో వివరణ:** ఎంపిడివోను సచివాలయం పరిస్థితి పై వివరణ కోరగా వాస్తవానికి కొన్ని రోజుల నుండి ఇంటింటి సర్వే జరుగుతుందని, అలా ఉన్న సచివాలయం నందు ఒకరైన ఉండి వచ్చిన ప్రజలకు సమాధానం చెప్పాలని, తాళాలు వేయడం తప్పు అని, దానిపై వివరాలు కనుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు




# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి

**-దీనికోసం ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేయాలి.**
**-డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**





**రాయచోటి మేజర్ న్యూస్:** రాయచోటి వికసితభారత్ గ్యారెంటీ రోజ్గార్ అజీవిక మిషన్ గ్రామీణ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా పునరుద్ధరించాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డీ తులసి రెడ్డీ డిమాండ్ చేశారు. బుధవారం రాయచోటిలో మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక విప్లవాత్మకమైన, చరిత్రా త్మకమైన పథకం అన్నారు. ఈ పథకం కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక.శ్రీమతి సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం 2025లో ఈ చట్టాన్ని చేసిందన్నారు. ఈ పథకానికి ఆంధ్రప్రదేశ్ కు తల్లి బిడ్డల పేగు బంధం ఉందన్నారు. 2006 ఫిబ్రవరి 2వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో,ఉమ్మడి అనంతపురం జిల్లాలో, సింగనమల నియోజకవర్గం లో, సింగనమల మండలంలో బండ్లపల్లి గ్రామంలో డాక్టర్ మన్మోహన్ సింగ్,సోనియా గాంధీ, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి సమక్షంలో ఈ పథకం ప్రారంభించబడిందన్నారు. ఉపాధి హామీ పథకం పల్లె ప్రజల పాశు పతాస్త్రం.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు,నగరాలకు వలసలు నివారించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిని కల్పించి, గ్రామీణ పేదరికం పూర్తిగా పారద్రోలాలని గ్రామీణులకు పనిచేసే హక్కు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది.ఈ పథకం అమలులోకి వచ్చిన తర్వాత చాలా మేరకు గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు తగ్గిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వాల మీద ఆర్థిక భారం లేకుండా కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్రప్రభుత్వం 10 శాతం నిధులు భరించే విధంగా ఈ పథకానికి రూపకల్పన జరిగింది.మొత్తం ఖర్చులో 60 శాతం కూలీలకు,40 శాతం అభివృద్ధి పనులకు ఖర్చు చేసే విధంగా పథకానికి రూపకల్పన జరిగింది.గత 19 సంవత్సరాలలో గ్రామీణులకు ఉపాధి కల్పించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ పథకం ద్వారా చేపట్టడం జరిగింది. వైకాపా పాలనలో గ్రామ సచివాలయ,రైతు భరోసా కేంద్రాల భవనాలు ఈ పథకం తోనే నిర్మించబడ్డాయి.అదే విధంగా కూటమిపాలనలో 25వేల కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల మరమ్మత్తులు,గోకులాలు,మినీ గోకులాలు ఈ పథకం ద్వారానే జరిగాయి.మహాత్మా గాంధీ దేశ స్వరాజ్యం తో పాటు గ్రామ స్వరాజ్యాన్ని కలలుగన్నారు.భారతదేశపు ఆత్మ గ్రామాలలో నివసిస్తుంది అన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు.ఈ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాలకు కాబట్టి ఈ పథకానికి జాతిపిత పేరుతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని పేరు పెట్టడం జరిగింది. దురదృష్టవశాత్తు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2025 డిసెంబర్లో ఈ పథకం పేరు మార్చడమే కాకుండా,కేంద్ర నిధుల వాటాను 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అన్న పేరు తొలగించి వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ అనే పేరు పెట్టింది. కేంద్ర ప్రభుత్వ వాటాను 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించింది.మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఒక చారిత్రిక తప్పిదం.ఇది జాతిపితకు అవమానం.అంటే మొత్తం జాతికే అవమానం.వినాశకాలే విపరీత బుద్ధి అన్నారు పెద్దలు. పోగాలము దాపురించిన వాడు హితుల వాక్యము,అరుంధతిని,దీప నిర్వాణ గంధం వినదు,కనదు,మూర్కొనదు అని మిత్ర లాభంలో పరవస్తు చిన్నయ్య సూరి అంటారు.ఆ విధంగా పోగాలం దాపురించి,వినాశకాలం దాపు రించిన కారణంగా మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు తొలగించిందని విరుచుకుపడ్డారు. నిధులలో కేంద్ర ప్రభుత్వం వాటా తగ్గించిన కారణంగా రాబోవు రోజుల్లో రాష్ట్రాలపై ఆర్థిక భారం పడి చివరకు ఈ పథకమే కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది.అందుకోసమే కొత్త పథకాన్ని రద్దుచేసి పాత పథ కమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాన్ని రద్దు చేస్తూ పాత పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది . అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ పాపంలో బిజెపితో పాటు బిజెపికి మద్దతు ఇస్తున్న టిడిపి, జనసేన, వైకాపాల పాత్ర కూడా ఉందని ధ్వజమెత్తారు.కొత్త పథకాన్ని రద్దుచేసి పాత పథకాన్ని పునరుద్ధరించే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని, అప్పటికీ కాకపోతే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త పథకాన్ని రద్దుచేసి పాత పథ కమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మీడియా సమావేశంలో ఏపీ సి సి ప్రధాన కార్యదర్శి అల్లా బకష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎం డి గౌస్, చెన్నకృష్ణ,కత్వాల్ రఫీ,దర్బార్,మన్సూర్ అలీ ఖాన్, నూరుల్లా, బషీర్, అజ్మతుల్లా, హుజూర్,రమణ, అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, బండారు వెంకటేశు,నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కె.జి.బి.వి విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**- హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్ వెల్లడి**
**- ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందుకు కదలాలని సూచన**

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,సిద్దవరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో తమ సంస్థ సభ్యుడు పవన్ పుట్టినరోజు సందర్భంగా 40 మంది విద్యార్థినులకు పదవ తరగతి పరీక్షల కిట్స్ అందించారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతోపాటు పదవ తరగతి పరీక్షలు ఒత్తిడికిలోని కాకుండా పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభతో ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ రాణికుమారి,ఉపాధ్యాయులు లావణ్య,పార్వతి,సాయి స్నేహ,రెడ్డెమ్మ,అశ్విని,ఆది లక్ష్మీ,జయలక్ష్మీ,హెల్పింగ్ మైండ్స్ సంస్థ సభ్యులు పవన్,అమీన్,అర్షద్,అర్షియా,సైషావలి,రాబియా పాల్గొన్నారు.



## పన్నులు చెల్లించనివారు ఎన్నికల్లో పోటీ చేయుటకు అనర్హులు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలో డిడిఓ వెంకటసుబ్బయ్య పర్యవేక్షణలో బుధవారం పన్ను వసూలు చేసే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలో 100% పన్నులు వసూలు చేయాలనే లక్ష్యంతో ఐదు టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు సహకరించి పంచాయతీ పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. మండలంలోని పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలలో చేపట్టిన పన్నుల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన పలు వీధులలో తిరుగుతూ పన్నులను ఆన్లైన్లో మాత్రమే చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పన్నులు చెల్లించని వారు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయుటకు అనర్హులని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు వెంకటరామిరెడ్డి ఖాసింపిరా బాబుల్ రెడ్డి రఘురామయ్య మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

**- శిక్షణ ఉపాధ్యాయులకి సన్మానం**



**సంబేపల్లి మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఆ వృత్తిని ఎంచుకొని ఉపాధ్యాయ శిక్షణ పొందడం గొప్ప విశేషమని ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం సంబేపల్లిలోని మోడల్ ప్రైమరీ పాఠశాల నందు 25 రోజులుగా శిక్షణ పొందిన ఉపాధ్యాయనీలను సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా తమ పాఠశాలకు 25 రోజులుశిక్షణ కొరకు వచ్చిన విద్యార్థులకు చీరలు పసుపు కుంకుమతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 25 రోజులపాటు మా పాఠశాలలో క్రమశిక్షణతో పిల్లలకు విద్యను నేర్పారన్నారు . అందులో భాగంగానే వారికి చిరు సత్కారం అందుచేయడం జరిగింది అన్నారు. తల్లి,తండ్రి తర్వాత గురువుదే స్థానమని అటువంటి గురువు స్థానాన్ని ఎంచుకొని శిక్షణ పొందడం గర్వించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారిని దీవించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయమ్మ, రెడ్డన్న, రెడ్డయ్య రాజు, నాగేశ్వర్ నాయక్,ఎమ్మార్సీ సిబ్బంది ×జు౼ సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగలు అరెస్టు

**-రూ. 11 లక్షల విలువైన ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు రూరల్ పోలీసులు గైని వెంకటేశ్వర్లు, షేక్ మహమ్మద్ అలీ అక్బర్ బాష, చాకలి హరిప్రసాద్, అనే దొంగలను అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి గత ఏడాది జమ్మలమడుగు మండలం, ధర్మాపురం గ్రామానికి చెందిన గూడ వెంకట శివారెడ్డి తన పొలము వద్ద ఎపి21 ఎవి 9704 నంబర్ గల హోండా యునికార్న్ మోటార్ సైకిల్ ను దొంగలించినట్లు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. జమ్మలమడుగు రూరల్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ సి భాస్కర్ రెడ్డి కి బుధవారం రాబడిన సమాచారముతో జమ్మలమడుగు అర్బన్ మహిళా ఎస్ఐ, తన సిబ్బంది తో జమ్మలమడుగు టౌన్, కోవెలకుంట్ల బైపాస్ వద్ద వాహనాల తనిఖీ చేస్తూ ఉండగా, ముగ్గురు వ్యక్తులు రెండు మోటార్ సైకిళ్ళ పై వస్తూ, పోలీసులను చూచి మోటార్ సైకిళ్ళను వెనుకకు తిప్పుకొని పోవుటకు ప్రయత్నించగా ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించగా పలు పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న కేసుల యందు మోటార్ సైకిళ్ళను దొంగతనం చేసినట్లుగా ఒప్పుకోన్నారు. ముద్దాయిలుగా నిర్ధారణ అయి, వారి వద్ద నుండి 16 మోటార్ సైకిళ్ళను రికవరీ చేశారు. వీటి మొత్తం విలువ సుమారు 11,00,000/- రూపాయలు అవుతుంది అని పోలీసులు అంచనా వేశారు. ముద్దాయిలు వారికి ఉన్న అప్పులు మరియు జల్సాలకు అలవాటు పడి సులభముగా డబ్బు సంపాదించుటకు నేరాలకు పాల్పడినట్లు తెలిపినారు. పట్టుబడిన ముద్దాయిలను జమ్మలమడుగు కోర్టు వారి ఎదుట హాజరు పరిచారు. ఈ కేసుల రికవరీ నందు ప్రతిభ కనబరిచిన రూరల్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ సి.భాస్కర్ రెడ్డి, మహిళా ఎస్సై హైమావతి, కానిస్టేబుళ్లు నాగేంద్ర, క్రిష్ణా రెడ్డి లను జిల్లా ఎస్పీ, జమ్మలమడుగు డిఎస్పీ అభినందించారు.



## ఆదిత్య కళాశాలలో ఈ ఏడాది నుండి ఇంటర్మీడియట్ తరగతులు

**- గ్రామీణ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తే మా లక్ష్యం**
**- ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ వెల్లడి**






**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోని రంగసముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో 2026-27 సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభిస్తున్నట్లు బుధవారం ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశేష అనుభవం కలిగిన అధ్యాపక బృందంతో ఉత్తమ క్రమశిక్షణ,అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించి,తమ పిల్లలను సరైన క్రమపద్ధతిలో తీర్చిదిద్ది వారికి బంగారు భవిష్యత్తును అందివ్వాలనే ఆకాంక్షతో ఆదిత్య జూనియర్ కళాశాల స్థాపించడం జరిగిందన్నారు. ఎంపిసి,బైపిసితోపాటు ఈఎపిసెట్,నీట్,జేఈఈ మెయిన్స్ కోర్సులకు నిష్ణాతులైన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడునన్నారు. సీఈసీ అండ్ ఎంఈసీ విత్ సి.ఏ ఫౌండేషన్ మా ప్రత్యేకతలు అన్నారు. సుదీర్ఘ అనుభవం మరియు అంకితభావం కలిగిన అధ్యాపక బృందం. అన్ని వసతులతో కూడిన విశాలమైన తరగతి గదులు మరియు విద్యార్థినులకు ప్రత్యేక వెయిటింగ్ హాలు సదుపాయం కలదన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి నీట్ /ఈఏపిసెట్ /జెఈఈ/సిఏకు అనుగుణంగా శిక్షణ. ప్రణాళికా బద్ధంగా యూనిట్ టెస్టులు,మంత్లీ టెస్టులు జరుపబడునన్నారు. సందేహాల నివృత్తికై ప్రతిరోజూ స్టడీ అవర్స్ జరుపబడునన్నారు. అధునాతన పరికరములతో కూడిన ప్రయోగశాలలు, ఇంటర్ విద్యతో పాటు కంప్యూటర్ విద్యను కూడా నేర్పించబడునన్నారు. సి.సి కెమెరాల పర్యవేక్షణలో కాలేజ్ ప్రాంగణము, సుదూర ప్రాంతాల నుండి విచ్చేయు విద్యార్థినీ, విద్యార్థులకు బస్సు సౌకర్యం కలదన్నారు. ప్రతివారము స్పోర్ట్స్ మరియు గేమ్స్ కండక్ట్ చేయబడునన్నారు. 2026-27 అడ్మిషన్లు ప్రారంభమైనవని, నాణ్యమైన విద్య,నమ్మకమైన చిరునామా విద్యార్థుల బంగారు భవిష్యత్తే మా లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఈ అవకాశాన్ని మండలంలోని 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు వినియోగించు కోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలలు 9966655167/ 8309995387 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## 2న టిడిపి పార్లమెంట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**- జయప్రదం చేయాలని ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ పిలుపు**
**- రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరణ**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంటు టిడిపి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం మార్చి 2న స్థానిక రామతులసమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా జరుగుతుందని ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో పోస్టర్లను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మార్చి 2వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు రాజంపేట పార్లమెంటు టిడిపి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగ వైభవంగా జరగనుందని కావున పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు కమిటీ అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శితోపాటు ఉపాధ్యక్షులు,కార్యదర్శులు,కార్యనిర్వహక కార్యదర్శులు,అధికార ప్రతినిధులు,సోషల్ మీడియా ప్రతినిధులు కలిపి మొత్తం 41 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్,రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు నిర్వహించబడుతుందని తెలిపారు. రాజంపేట పార్లమెంటు పరిధిలోని రాయచోటి ఎమ్మెల్యే,మంత్రి రాంప్రసాద్ రెడ్డి,పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,రైల్వే కోడూరు టిడిపి ఇన్ఛార్జ్ ముక్క రూపానందరెడ్డి, రాజంపేట ఇన్ఛార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు,పుంగనూరు ఇన్ఛార్జ్ చల్లా బాబురెడ్డి,తంబళ్లపల్లె టిడిపి నాయకులకు ప్రత్యేకంగా ఆహ్వానం పలుకు తున్నట్లు తెలిపారు. అలాగే పార్లమెంటు పరిధిలోని సీనియర్ నాయకులు,నియోజకవర్గ కమిటీలు,మండల,మున్సిపల్ కమిటీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ ఐక్యతను చాటాలని కోరారు. కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,రామసముద్రం సింగిల్ విండో చైర్మన్ సీతప్ప,జిల్లా ఉపాధ్యక్షులు తలారి రాధ, మోహన్ రెడ్డి,అధికార ప్రతినిధి ఎస్.ఎం.రఫీ,ఐటిడిపి అధ్యక్షులు కాసీ శ్రీరామ్,రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి నాయకులు ప్రభాకర్,ఏఎంసీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,టిడిపి పట్టణ అధ్యక్షులు అరుణ్ తేజ,తెలుగు యువత పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అయూబ్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ముద్దుకృష్ణమ నాయుడు,యూనిట్ ఇన్ఛార్జ్ పసుపులేటి శ్రీనివాసులు,తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ప్రణయ్,సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కలిశం ప్రకాష్ నాయుడు, ముదివేటి శ్రీరాములు,శివాలయం చైర్మన్ కొప్పల వెంకటరమణ,టౌన్ సెక్రటరీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమరశంఖంకు తరలి వెళ్లిన ఎస్టీయు నాయకులు

**-సమరశంఖంతో అయినా ప్రభుత్వం కళ్లు తెరవాలి**

**కలసపాడు మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాల పెండింగ్ సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ బుధవారం విజయవాడలోని ధర్నా చౌక్ నందు ఎస్టియు చేపట్టిన సమర శంఖంనకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్రనాయకుడు పిరమణారెడ్డి మాట్లాడుతూ 12వ పి.ఆర్.సి కమిషనర్ నియామకంతో పాటు వెంటనే 30% ఐ.ఆర్ ప్రకటించాలని, పెండింగ్ బకాయిలను ఉద్యోగుల పేస్లిప్ లలో సూచించి ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టమైన రూట్ మ్యాపును ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలలో కనీసం రెండింటినైనా వెంటనే ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57ను డీఎస్సీ 2003 వారికి వర్తింపజేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జిల్లా యూనిట్ గా కారుణ్య నియామకాలు చేపట్టాలని, పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు పెన్షన్ ప్రయోజనాలను మొదటి రోజే చెల్లించాలని తదితర డిమాండ్లతో విజయవాడ కేంద్రంగా సమర శంఖం పూరించామన్నారు. పెద్ద ఎత్తున చేపట్టిన ఈ సమర శంఖం చూసిన ప్రభుత్వం తమ పంథా మార్చుకోవాలన్నారు అలా కాక బొద్దు నిద్ర నటిస్తే మాత్రం చలో అసెంబ్లీ చేపట్టక తప్పదన్నారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు సత్యనారాయణ, బాలరాజు నాయక్ ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు,గురు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు మూల రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






# శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన బీటెక్ రవి



రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం: బీటెక్ రవి

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** అన్నదాతల శ్రేయస్సే లక్ష్యంగా, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాలన్న దృఢ సంకల్పంతో సింహాద్రిపురంలో మార్క్‌ఫెడ్ ,నాఫెడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి , వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ బండి రామసురా రెడ్డి శనగల కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట దళారుల పాలై నష్టపోకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను ప్రతి ఒక్క రైతూ వినియోగించుకోవాలని కోరారు. గతంలో రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. సింహాద్రిపురం మండలంతో పాటు పరిసర గ్రామాల శనగ రైతులందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇక్కడే తమ పంటను విక్రయించి లాభపడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు,కూటమి నాయకులు పుప్పాల శ్రీధర్ రెడ్డి,సింహాద్రిపురం సింగిల్ విండో అధ్యక్షుడు పీజీ గోపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# మాజీ సీఎంను కలిసిన ఐటీ వింగ్ అధ్యక్షుడు బి మధుసూదన్ రెడ్డి

**కలసపాడు, మేజర్ న్యూస్** : వైయస్ జగన్మోహన్ రెడ్డి ను వైయస్సార్ జిల్లా పర్యటన సందర్భంగా నిన్న పులివెందులలోని క్యాంప్ కార్యాలయంలో బద్వేల్ నియోజకవర్గం ఐటీ వింగ్ అధ్యక్షుడు బాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.వజ్ర భాస్కర్ రెడ్డి చేపట్టిన కమిటీ కార్యక్రమంలో భాగంగా, ఎంఎల్‌సీ డీసీ గోవిందా రెడ్డి, ఎమ్మెల్యే సుధా మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా బద్వేల్ తాలూకాలోని 125 గ్రామ పంచాయతీల పరిధిలో 125 గ్రామ వార్డు పంచాయతీల్లో 97 శాతం కమిటీలు పూర్తి చేశామని పేర్కొన్నారు.అలాగే జగనన్నతో ఐటీ విభాగం కార్యకలాపాలపై పలు అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన జగనన్న పుట్టినరోజు వేడుకలను బద్వేల్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించిన విషయాన్ని మరోసారి విన్నవించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రత్యేకంగా ఎంఎల్‌సీ డీసీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గంలోఉన్న125 గ్రామ పంచాయతీలకు గాను అన్ని 125 గ్రామ పంచాయతీల్లో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి బద్వేల్ నియోజకవర్గ ప్రజల ప్రేమాభిమానాలను తెలియజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంద్వారారాష్ట్రంలోమొదటి స్థానం సాధించి, జగనన్నకు బద్వేల్ తాలూకా ప్రజలు బలంగా ఉన్నారని మరోసారి స్పష్టమైందని చెప్పారు.



# దారుస్సలాం స్కూల్ విద్యార్థులకు ఐఐటిలో ర్యాంకులు

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని బిల్టప్ సర్కిల్ దగ్గర ఉన్న దారుస్సలాం ఇస్లామిక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఐఐటిలో ఉత్తమ టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ మొహమ్మద్ దస్తగీర్, ప్రిన్సిపాల్ షేక్ మొహమ్మద్ రిజ్వాన్ మాట్లాడుతూ హైదరాబాబాద్ లోని బషీర్ బాగ్‌లో అపెక్స్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాన్ క్లావ్ 2026వ కార్యక్రమంలో భాగంగా అపెక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాక్స్ అండ్ సైన్సెస్ వారి తరపున ఐఐటి లో దారుస్సలాం




స్కూల్‌లో 9వతరగతి చదువుతున్న సయ్యద్ బల్కిస్ ఫాతిమా కు రాష్ట్ర మూడవ ర్యాంక్‌గా నిలిచిందని, అదే కాకుండా 8వ తరగతి వఫీఉల్లా బక్తియారి, 7వ తరగతి ఎస్ జోహాకు రాయలసీమ జోన్‌లో 2వ ర్యాంక్ లను సాధించిన వారికి హైదరాబాద్ లోని ప్రముఖులు కృష్ణచైతన్యరెడ్డి,కడియాల ప్రభాకరరావు చేతుల మీదుగా మెమంటో, సర్టిఫికెట్లు, మెడల్స్ అందుకోవడం జరిగిందన్నారు. అలాగే దారుస్సలాం స్కూల్ కు బెస్ట్ స్కూల్ అవార్డు వచ్చిన సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్‌షేక్‌మొహమ్మద్ రిజ్వాన్ అవార్డును అతిధుల చేతుల మీదుగా అందుకున్నారు. ఐఐటి లో ఉత్తమ ర్యాంకులు సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# ఈ...కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

- విద్యార్థుల ఆధునిక సాంకేతికతను అంది పుచ్చుకోండి
- ప్రిన్సిపల్ ఐ.ఎల్.ఎన్. చంద్రశేఖర రావు

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నాడు కళాశాల ప్రిన్సిపాల్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించి విద్యార్థులకు మందుల బాటు లోకి తెచ్చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతను విద్యార్థులు అంది పుచ్చుకోవాలని సదుద్దేశంతోఈకంప్యూటర్‌ల్యాబ్‌ను ప్రారంభించామని తెలిపారు. కళాశాలలో బిఎస్సి కంప్యూటర్ సైన్స్,బి.కాంకంప్యూటర్‌అప్లికేషన్స్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయా కోర్సులను అభ్యసించే విద్యార్థులకు ఈ ల్యాబ్ మరింతప్రయోజనకరంగా ఉంటుందని, విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యత అభివృద్ధిని పెంపొందించడంలో భాగంగా రూసా నిధులతో, ఉన్నత విద్యాశాఖ వారి సహాయ సహకారాలతోఈకంప్యూటర్‌ల్యాబ్ ప్రారంభించినట్లు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీమతి వరలక్ష్మి దేవి,డా. రమ్య జ్యోతి, శ్రీమతి యుగవాణి, ప్రసన్న కుమార్, శ్రీమతి నిఖిల ప్రియ, శ్రీ రామకృష్ణ, కుమారి శాలిని, శ్రీ కరీముల్లా, శ్రీ రమణారెడ్డి, శ్రీమతి పర్వీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారమే ముఖ్య లక్ష్యం

ఎన్‌టిఎఫ్ వార్షికోత్సవ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు గంగాధర్

**కడప రూరల్ మేజర్ న్యూస్:** గిరిజనుల సమస్యల పరిష్కారమే నేషన్ ట్రైబల్ ఫెడరేషన్ ముఖ్య లక్ష్యమని, ఆదిశగా ఫెడరేషన్ నాయకులు దృష్టి సారించాలని కడప జిల్లా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ అధ్యక్షులు కాలింగిరి గంగాధర్ పేర్కొన్నారు. విజయవాడలో నిర్వహించిన ఎన్ టి ఎఫ్ పదవ వార్షికోత్సవ వేడుకల్లో వేదికపై గంగాధర్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల పరిరక్షణ, సమగ్ర అభివృద్ధి కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తున్నారు. కడప జిల్లాలో గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. సమస్యలు పరిష్కరించినప్పుడే సమస్యలపై పోరాడిన నాయకునికి తృప్తి ఇస్తుందని, వారిలో నమ్మకం కలుగుతుందని అన్నారు. ఆ దిశగా ఫెడరేషన్‌లో ప్రతి వ్యక్తి నడవాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యలు పరిష్కారంకాకపోతేఉద్యమించేపరిస్థితులు తప్పవని, అందుకుసిద్ధంగాఉండాలన్నారు.అనంతరం జాతీ



య, రాష్ట్ర స్థాయి నాయకులు గిరిజన రాజ్యాంగ హక్కులు, విద్యా అవకాశాలు, ఉపాధి హామీలు, సంక్షేమ పథకాల అమలు, గిరిజన అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ వేడుకలకు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, దువ్వూరు మండల అధ్యక్షుడు కాకి వీరయ్య, గిరిజన నాయకులు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టాభిషేకం మహోత్సవంలో జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మఠాధిపతి వీరధర్మ వెంకటాద్రి స్వామి పట్టాభిషేక మహోత్సవంలో కడప జిల్లా పరిషత్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ముత్యాల రామ్ గోవింద్ రెడ్డి పాల్గొన్నారు యాగశాల వద్ద పఠాధిపతిని శాలువాతో సత్కరించారు. అంతకుముందు ఆయన పార్టీ నాయకులు స్నేహితులతో కలిసి బ్రహ్మంగారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన చైర్మన్ రామగోవింద్ రెడ్డిని ఉపాధిపతి తమ్ముడు శాలువా మరియు పూలమాలతో సత్కరించారు ఆయనతోపాటు సదురు వారి పల్లి సర్పంచ్ ఓబుల్ రెడ్డి ఎస్సార్ శ్రీనివాస రెడ్డి పలువు రు వైసిపి నాయకులు ఉన్నారు.





# సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ బాలికల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు పట్టణంలోని బాలికల 1వ హాస్టల్ నందు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు బాలికల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ప్రత్యేకంగా స్వచ్ఛ, స్వేచ్ఛ బాలికా జాగృతి ప్రోగ్రాం 2025-2026 అనే పాతే మోటివేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం కోడూరు బాలికల హాస్టల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా పాతే మోటివేషన్ ట్రైనర్ బి స్వాతి మాట్లాడుతూ ఇక్కడ హాస్టల్ నందు ఏ ఒక చిన్న సమస్య ఉన్న వార్డెన్ కు తెలపాలని, ఎవరూ ఇబ్బందులకు లోనవు కాకుండా స్వేచ్చగా ఉండాలని, ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించి,అటు తొలుత తల్లిదండ్రులకు, హాస్టల్‌కు మంచి పేరు తేవాలని, అదే విధంగా స్వచ్ఛభారత్ అనే పదానికి నిర్వచనంగా హాస్టల్ లో మెలగాలని విద్యార్థునుల ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్‌అమ్రుత జోష్ణ, విద్యార్థునులుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# "వక్త" పోటీలలో మెరిసిన కడప రత్నాలు

▪ చక్కగా మాట్లాడే వారికి సమాజంలో గుర్తింపు ▪ వైవియు విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్** : గొప్ప గొప్ప నాయకులు,అత్యున్నత స్థానాల్లో ఉన్నవారు, సైంటిస్టులు, పెద్ద పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలోని సీ.ఈ.ఓ లు, గొప్ప రాజకీయ నాయకులు, సంఘసంస్కర్తలు అందరూ కూడా మంచి వక్తలుగా ఉన్నవారే నని యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. కడప జిల్లాలోని డిగ్రీ ఆ పైన విద్యార్హతలు కలిగిన విద్యార్థులకు జిల్లా వక్త పోటీలు వై వి యూనివర్సిటీ లో జన విజ్ఞాన వేదిక ఎన్ఎస్ఎస్ సేల్ ఉమ్మడి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ మంచి మంచిఉద్యోగాలుసంపాదించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతైనా అవసరమన్నారు. చక్కగా ఆకట్టుకునేలా మాట్లాడ గలిగిన వారు ఈ సమాజంలో విషయ నిపుణులుగా, ప్రభావితమైన వ్యక్తులుగా జీవించగలుగుతారన్నారు. ఉపన్యాసము ప్రారంభం ఆకట్టుకునే పదాలతో, విషయ పరిజ్ఞానంతోను, సమయపాలనతోను,మంచిముగింపును ఇవ్వాలన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. విశ్వనాథ మాట్లాడుతూ ఉపన్యాస ములో ఉదాహరణలు,కథలు, గొప్ప వారి కొటేషన్లు, సొంతఅనుభవాలు,హాస్యము,బెలుకులు తదితరాలు ఉన్నప్పుడే ప్రసంగం ఆకట్టు కుటుందన్నా న్నారు.ఎన్ఎస్ఎస్ప్రోగ్రాంకోఆర్డినేటర్ డా. వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ మంచి ఉపన్యాసకులు ఈనాడు సమాజానికి ఎంతైనా అవసరమ న్నారు. జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని ప్రోత్సహిస్తుందని, ప్రశ్నించి నప్పుడే అపారమైన జ్ఞానాన్ని సంపాదించ వచ్చున్నారు. జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి. సనావుల్లా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక మంచి లీడర్లను తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ "వక్త" ప్రోగ్రాం తీసుకొచ్చామన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రామలింగ రాజు , పి. హైదరవల్లి మాట్లాడుతూ ఈ దేశానికి నీతి, నిజాయితీ కలిగిన నాయకత్వం అవసరమని ఈ



నాయకత్వం మీ నుంచి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎటువంటి విషయాన్నైనా తన మాటల ద్వారా ప్రజలకు చేరవేసే శక్తి ఉపన్యాసానికి ఉంటుందని, అందుకనే మంచి ఉపన్యాసకులు గా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కడప జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు పల్లవోలు రమణ మాట్లాడుతూ ఈనాడు సమాజం మూఢ నమ్మకాల వైపు వెళుతుందని,ఈ మూఢ నమ్మకాలు సమాజాన్ని, మానవులను వెనక్కి తీసుకెళుతాయన్నారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా పొందిన సయ్యద్. సుఫియా ముస్కాన్ (గవర్నమెంట్ కాలేజీ నర్సింగ్ కడప)డాక్టర్‌శిల్ప (జి. ఎం. సి .కాలేజ్ కడప),ఎస్. ఎం.డిఅదల్ (ఎ..వి.ఎం.కాలేజ్ఆఫ్ ఫిజియోథెరపీ కడప)లను నగదు బహుమతి ,మెమొంటోస్, ప్రశంస పత్రాలను అథిధులు బహుక రించారు.

# మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే



పదో తరగతి విద్యార్థులకు: ఏఈ దినేష్ కుమార్

**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా పుల్లంపేటలోని ఎస్‌బివిడి సభ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దినేష్‌కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు."మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పదో తరగతి జీవితానికి పునాది వంటిది. ఈ దశను విస్మరిస్తే భవిష్యత్తు అంధకారంగా మారుతుంది" అని ఆయన అన్నారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం, లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం సభా సంస్థల కరస్పాండెంట్ శ్రీరాములు, ఉపాధ్యక్షులు చలమయ్య, ప్రధానోపాధ్యాయుడు మురళీమోహన్ రెడ్డి విద్యార్థులకు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వదించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిలు చిన్నమండెమ్మ, ధర్మేంద్ర గౌడ్, ఎంఐఎస్ శివప్రసాద్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కృషి అభినందమయం

సిద్ధవటం ఎస్సై హారిక



**సిద్ధవటం మేజర్‌న్యూస్** : ఐఐటి, నీట్, ఒలంపియాడ్ ఫలితాల్లో జాతీయ రాష్ట్ర జీవన్ స్థాయిలో అవార్డులు సాధించిన విద్యార్థులకు ఎస్సై హారిక అభినందించారు మండల కేంద్రమైన సిద్ధవటం నలందహై స్కూల్ నందు బుధవారం విజయోత్సవ సభకు ఆమె హాజరై విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా ఎస్సై హారిక మాట్లాడుతూ నలంద స్కూల్ కరస్పాండెంట్ వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు కృషి పట్టుదలవల్ల ఐఐటి, నీట్, ఒలంపియాడ్ ఫలితాల్లో ఐదు మంది విద్యార్థి, విద్యార్థినిలు జాతీయ, రాష్ట్ర జోనల్ స్థాయిలో అవార్డులు సాధించడం అతి చిన్న వయసులో విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి వెళ్లడం హర్షించదగ్గ విషయమని క్రమశిక్షణ పట్టుదల కృషి ఉంటే ఏమైనా సాధించచుకుని ఇందుకు నిదర్శనం అని మండల ఎస్సై హారిక విద్యార్థులనుఅభినందించారుస్కూల్ కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 23న ఐఐటి ఫలితాలలో నలంద పాఠశాల సంబంధించిన విద్యార్థులు 5 మంది రాష్ట్ర జాతీయ, జోనల్ స్థాయిలో ఎంపిక కావడం జరిగిందని భారతీయ విద్యా భవన్ హైదరాబాదులో అవార్డు ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు, కేరళ రాష్ట్రాల చెందిన విద్యార్థుల ఫలితాలు విడుదల చేశారని మా పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం మాకు చాలా సంతోషకరమని విజయోత్సవ సభకు మండల ఎస్సై హారిక విద్యార్థులను అభినందించడం సంతోషకరమని పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషితో ఈ ఫలితాలు సాధించామని పాఠశాలలో జరిగిన ప్రతి చిన్న విషయాన్ని ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా సోదరులు చేసిన కృషి పట్ల మీడియా బృందానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ ఏవో వెంకటేష్, ఉపాధ్యాయులు వైశాలి, నారాయణమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ కిడ్స్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో అవార్డులు




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పట్టణంలోని మాస్టర్ కిడ్స్ విద్యార్థిని విద్యార్థులు బలంపియాడ్ మ్యాథ్స్ అండ్ సైన్స్ జాతీయస్థాయి పోటీ పరీక్షలలో అవార్డులు వచ్చాయని మాస్టర్ కిడ్స్ యాజమాన్యం ఒక పట్టణంలో తెలిపారు. ఇందులో 1వ తరగతి నుండి యస్. యండి. హంజా స్టేట్ 2వ ర్యాంక్ ను, 3వ తరగతి నుండి యస్. యండి. రైహన్ జోనల్ 3వ ర్యాంక్ ను, 4వ తరగతి నుంది యస్. యండి. ముఫిక్ జోనల్ 4వ ర్యాంక్ ను, 6వ తరగతి నుండి ఐ. తస్కీన్ అక్తర్ జోనల్ 6వ ర్యాంక్ ను కైవసం చేసుకున్నారిని స్కూల్ యాజమాన్యం తెలిపారు. వీరు ఫిబ్రవరి 23వ తేదిన హైదరాబాద్ భారతీయ విద్యా భవన్ అదిటోరియంలో జరిగిన కార్యక్రమంలో బహ మతులను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిని గాయకులు, మోటివేషనల్ స్పీకర్ మరియు స్టోరి టెల్లర్ కృష్ణ చైతన్యరెడ్డి, బలంపియాడ్ ఫౌండర్ ఖలీమ్ ఖాన్, మరియు కదియాల ప్రభాకర రావు మరియు ఫౌండర్ సభ్యులు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మా పాఠశాల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ మా చిన్నారులు జాతీయ స్మాయికి ఎంపిక కావడం అలాగే ఇటువంటి పెద్ద కళా వేదికపై నుంచి బహుమతులను అందుకోవడం మాకు చాలా ఆనందాన్ని కలిగించింది అది వారు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంతో విద్యార్థిని విద్యార్థులకు నేటి సమాజానికి అనుగుణంగా విద్యను బోధించడంలో మాస్టర్ కిడ్స్ యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు.

# సబ్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే తొమ్మిదవ,పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థుల ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ కోర్సులో భాగంగా పాఠశాల ఎఫ్.ఏ.సి హెచ్ ఎం ఇబ్రహీం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డి.ఇ.ఇ ఐ.రవి చంద్ర శేఖర్ , ఏ.ఇ.ఇ కె.వెంకట మహేష్ అనుమతి తో పోరుమామిళ్ల పరిధి లోని 33/11 కె.వి సబ్ స్టేషన్ ను 70 మంది విద్యార్థినీ విద్యార్థులు సందర్శించడం జరిగింది.సబ్ స్టేషన్ లోని ట్రాన్స్ఫార్మర్ మరియు ఇతర భాగాల పేర్లు,వాటి పనితీరు, ఉపయోగాల గురించి ఏ.ఇ.ఇ ఎం.చిన్నయ్య చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్యాలయ సిబ్బంది అనుముల రంగస్వామి, సబ్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ ఒకేషనల్ శిక్షకుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తిరువీధి జయరాములు,సిద్దిక్,సుజాత,చస్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర చలన చిత్ర సెన్సార్ బోర్డు సభ్యులు టి.వి.రంగంయ్యకు ఘన సత్కారం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడులోని యస్ కె వైద్యా సంస్థ రంగస్థల నటుడు ,నిర్దేశకులు, కథా రచయిత, నంది అవార్డ్, ఆంధ్ర నాటక కళా పరిషత్ వారి ఆధ్వర్యంలో ఉగాది పురస్కార అవార్డ్ గ్రహీత, కేంద్ర చలన చిత్ర సేన్సార్ బోర్డు ప్రస్తుత సభ్యులు తిరునగరు.వెంకట రంగయ్య (టీ. వి. రంగయ్య) కలసపాడు పరిసరప్రాంతంలో ఏ.బి.ఎస్ ట్యూన్స్ ద్వారా నిర్మించబడుతున్న "ఉత్తరం" పాటలో ఉపాధ్యాయ పాత్రలో నటించడానికి విచ్చేసిన సందర్భంలో, కలసపాడు ఎస్. కె. విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంలోగా యస్ కే వేద్యా సంస్థల హెచ్ యం సి.ఏ.ఓ షేక్ ఖారి దర్శకులు వంశీరాజ్, రంగస్థల నటి శ్రీమతి శ్రీదేవి, కళ్యాశాల ప్రిన్సిపాల్ ఓ.శ్రీనివాసులు, పాఠశాల హెచ్ యం శ్రీబాషు,అధ్యాపక, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,విద్యార్థినిలు ,విద్యార్థులు, పాంగనాట్లకు అలాగే పొదర్య సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆప్కాస్ కార్మిక సమస్య పరిష్కారం చేస్తా

కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ఆప్కాస్ కార్మికుల సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అత్యంత త్వరగా తాను కూడా పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తామని కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, టిడిపి పొలిటి బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సమ్మె విరమించాలని కార్మికులను కోరారు. గత కొన్ని రోజులుగా మున్సిపల్ కమిషన్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఆప్కాస్ కార్మికులతో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్చలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి సమస్యలు పరిష్కరింప చేస్తామని హామీ ఇచ్చారు. వారి 11 డిమాండ్లను సంబంధిత శాఖ అధికారులతో చర్చించి సానుకూలంగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ కార్మిక విభాగం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మధు రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** సిరిగిరెడ్డి వారి వివాహ ఆహ్వానం మేరకు జగదీశ్వర్‌రెడ్డినిర్మలాదేవిలమేరకుపులివెందులశిల్పారామం కళ్యాణమండపం లో వివాహం జరిగినది ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా వచ్చి వధూవరులను ఆశీర్వదించిన తొండూరు మండల ఇన్చార్జి వైయస్ మధుసూదన్ రెడ్డి కడప జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి పులివెందుల టౌన్ వైఎస్ఆర్‌పి అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ గూడూరు చిన్నప్ప చిన్నప్ప మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ రెడ్డి ఊడగండ్ల తొండూరు మండలం వైఎస్ఆర్‌పి లీడర్లు వధూవరులను అక్షంతలేసి ఆశీర్వదించడం జరిగింది

## యోగాతో శారీరక దృఢత్వం పెంపు

– హార్ట్ ఫుల్నెస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** నిత్యం యోగాసనాల ద్వారా మానసిక ఒత్తిడిని జయించి శారీరక దృఢత్వం పెంపుదలకు దోహద పడుతుందని హార్ట్ ఫుల్నెస్ యోగా కేంద్రం కోఆర్డినేటర్ వెంకట శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలఎన్ఎస్ఎస్ విభాగం ప్రత్యేక శిబిరం ద్వారా యోగాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఎంపల్లి ఎంపిపి పాఠశాలలో విద్యార్థులకుయోగాప్రాక్టీస్‌చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుం దని, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారిణి డా.మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ విద్యార్థులు యోగా పట్ల మక్కువ పెంచుకుని విజయాలుసాధించాలని కోరారు. విద్యార్థుల జ్ఞాపకశక్తి, చదువుపై ఏకాగ్రత, ఓర్పు, సహనం, క్రమశిక్షణ తదితర వాటివి యోగాతో సాధ్యపడుతుందని వివరించారు. కార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్‌నాగేంద్ర,పాఠశాల హెచ్‌ఎం మస్తాన్ వలి, పిడి తేజేంద్ర, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేస్తేనే పురోగతి

డి ఈ శ్రీరాములు రెడ్డి



**పుల్లంపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పుల్లంపేట మండల కార్యాల యంలో డీఈ శ్రీరాములు రెడ్డి ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. మండలంలోని వివిధ లేఔట్లలో, సొంత స్థలాల్లో నిర్మాణ దశలో నిలిచిపోయిన గృహాలను వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలాప్రతి లబ్ధిదారుతో నేరుగా మాట్లాడి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, గృహ నిర్మాణంపై చైతన్యం కల్పించాలని సూచించారు. ప్రస్తుతం పుల్లంపేట మండలం పురోగతిలో వెనుకబడి ఉందని పేర్కొంటూ, ప్రథమ స్థానానికి తీసుకెళ్లాలంటే అందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాత్ర కీలకమని స్పష్టం చేశారు.సమావేశం అనంతరం గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ హరిప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఆనంద్, తిలక్, అవినాష్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

## క్షేత్రస్థాయిలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

– తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పిలుపు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్సిపిని బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు,కార్యకర్త కృషి చేయాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సూచించారు. బుధవారం బి.కొత్తకోట పట్టణం,బెంగళూరు రోడ్డు నందు గల మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్ ఫాంహౌస్ నందు ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,గత వైసిపి పాలన,కూటమి పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి సంస్థాగత కమిటీలలో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. నూతన కమి టీలలో అవకాశం లభించిన వారు బాధ్యతగా పనిచేసి పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిం చాలని సూచించారు. అంతేకాకుండా పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అన్నివేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు సిఆర్ చిన్నికృష్ణ,మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ ఫయాజ్, కో–ఆప్షన్ మెంబర్ నాసర్, గుమ్మడికాయల చాంద్ బాషా,ం కుర్తి శంకర్ రెడ్డి, బీసీ కాలనీ బావజాన్, పాగొండ రఫీ, జయ,సబ్జీ పవన్ రాయల్, విశ్వనాథ్, సద్దాం, టిప్పు, నక్క సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయండి

– జిల్లా కలెక్టర్‌ను కోరిన ఒంటేరు శ్రీనివాసులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ ను మంగళవారం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి కోరారు. గతంలో ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరీ క్వార్టర్స్ లో కేంద్రీయ విద్యాలయం ఉండేదని, అయితే కాల క్రమేణా ఆ విద్యాలయాన్ని రద్దు చేశారన్నారు. దీని ఫలితంగా ప్రొద్దుటూరు పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్న పరిశ్రమల ఉద్యోగుల పిల్లలు విద్యా కేంద్ర విద్యాలయ సౌకర్యం పొందలేకపోతున్నారని చెప్పారు. ఎర్రగుంట్ల, చిలంకూరు ప్రాంతాల్లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, జమ్మలమడుగు ప్రాంతంలోని జువారి సిమెంట్స్ , భారతి సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్ కంపెనీల్లో వేలాది మంది కేంద్ర ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్ మరియు ప్రైవేట్ రంగ ఉద్యోగులు పనిచేస్తున్నారని , వీరితో పాటు ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్, ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ లలో పనిచేసే రైల్వే ఉద్యోగుల పిల్లలకు కూడా కేంద్రీయ విద్యాలయం లేకపోవడం వల్ల విద్యాభ్యాసంలోఅనేక ఇబ్బందులు ఎదురవుతున్నా యని వివరించారు. కావున ఈ విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్ల లకు సమాన విద్యా అవకాశాలు కల్పించుటకై ప్రొద్దుటూరు కేంద్రీయ విద్యాలయం స్థాపించుటకు అవసరమైన చర్యలు తీసవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంస్కృతఅధ్యాపకులురమణ, హిం దీభాషాసేవకులుషేక్షావలి,తదితరులు పాల్గొన్నారు.

## 30 వేలకు పైచిలుకు సభ్యత్వాలు నమోదు చేయాలి

కుటుంబాలకు కొండంత భరోసా



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏర్పాటు చేయడం కోసం తెలుగు దేశం పార్టీ, బిజెపితో పాటు జనసేన కార్యకర్తలందరిని కూడా ఒక తాటి మీద తీసు కొచ్చి వైసిపి ప్రభుత్వాన్ని 11 సీట్లకే పరిమితం చేయడంలో డిప్యూటీ సీఎం పవన కల్యాణ్ కీలకపాత్ర పోషించారని వక్తలు కొనియాడారు. బుధవారం నాడు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరే షన్ చైర్మన్ శివ శ్రీనివాస రావు అన్నమయ్య జిల్లా రాయచోటి లో జనసేన నాయకులు పప్పి రెడ్డి మహేశ్వర రెడ్డి,సీనియర్ జనసేన నాయకులు బుడ్డా నాగభూషణ ఆధ్వర్యంలో జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమానికి రాజంపేట సమన్వయ కర్త అతికారి కృష్ణ తో కలిసి కళ్యాణం శివ శ్రీనివాస రావు అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో 30వేలకిపైగా సభ్యత్వాలు నమోదు చేసేలా జనసేన నాయకులు, జనసైని కులు కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు 533 మంది రోడ్ యాక్సిడెంట్లో మృతి చెందిన వారికి సుమారు రెండున్నర కోట్లు,ప్రమాదాల బారిన పడిన కుటుంబాలకి ఐదు లక్షల చొప్పున సుమారు 52 కోట్ల రూపాయలు అందించినట్లు వారు పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ఉన్నటు వంటి సమస్యలను జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని జనసేన నేతలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీ ఆవిర్భావం నుండి శ్రమించి కష్టపడుతున్న వారి పట్ల పార్టీ నాయకత్వం దృష్టి సారించాలనికోరారు. నియోజవర్గంలో ఉన్నటు వంటి జనసేన నాయకులు,జనసైనికులు సమష్టి కృషితో సభ్యత్వం నమోదు జిల్లాలో ప్రథమ స్థానంలోరాయచోటిఉండేలా కృషి చేస్తామన్నారు... ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీఎల్ఎస్ఐ చిప్ తయారీ రంగంలో పుష్కలమైన ఉద్యోగావకాశాలు

– మిట్స్ యూనివర్శిటీ విద్యార్థులకు సెమినార్




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎల క్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు మిట్స్ ఐఎస్ టిఈ స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం వి.ఎల్.ఎస్.ఐ టెస్టింగ్ మరియు ఫిజికల్ డిజైన్ రంగాల్లో జరుగుతున్న ఆధునిక సాంకేతికతలు అనే అంశంపై బుధవారం విద్యార్థులకు ఒక్కరోజు సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నానికి చెందిన సిలికాన్ టెక్నాలజీ సంస్థ ఫౌండర్ అండ్ సిఈఓ డాక్టర్ అష్రఫ్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి.ఎల్.ఎస్.ఐ (వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్) ఎలక్ట్రానిక్ చిప్ ల తయారీలో ఫిజికల్ డిజైన్ అనగా లాజికల్‌గా రూపొందించిన సర్క్యూట్ నమూనా తయారీని నిజమైన చిప్ (ఐసీ) రూపంలో అమలు చేసే ప్రక్రియ అన్నారు. ఐసీ తయారీలో నాలుగు ప్రధాన దశలు ఉంటాయని సెమీకండక్టర్ చిప్‌లు (ఐసీలు) తయారు చేయడానికి ఉపయోగించే సిలికాన్ పలకను,వేఫర్ తయారీ,నమూనా తయారీ, పరీక్షించడం వంటి వాటిని వివరించి ,రెసిస్టర్లు ,కెపాసిటర్లు,ట్రాన్సిస్టర్లు వంటి భాగాలను ఒకే చిన్న చిప్‌లో సమగ్రపరచి సిగ్నల్స్‌ను పంపించే విధా నాన్ని వివరించారు. అలాగే టెస్టింగ్ విభాగంలో చిప్‌పనితీరునుపరీక్షించడం,లోపాలను గుర్తిం చడం, నాణ్యతను నిర్ధారించడం వంటి అంశాలను వివరించారు. వి.ఎల్.ఎస్.ఐ చిప్‌తయారీ రంగంలో పరీక్షించడానికి విశ్లేషించడానికి ఉపయోగించే ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాధనాలు అయిన సినాప్సిస్, కాడెన్స్ వంటి వాటిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యమన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలోఅమెరికా,జర్మనీ,జపాన్,దక్షిణ కొరియా, తైవాన్ ఇండియా వంటి దేశాల్లో అంతర్జాతీయ సంస్థలుఅయినఇంటెల్,క్వాల్కామ్ వంటి కంపెనీల లో ఫిజికల్ డిజైన్ ఇంజనీర్,వెరిఫికేషన్ ఇంజనీర్, చిప్ టెస్టింగ్ ఇంజనీర్ నమూనా తయారీ ఇంజనీర్ వంటి అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ,విద్యార్థులు వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ సంజయ్ కుమార్ సి.గౌర్,డాక్టర్ ఎస్.రాజశేఖరన్, కో–ఆర్డి నేటర్ డాక్టర్ జి.నాగజ్యోతి,కో–కోఆర్డినేటర్ జి.చరణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



# రిషిక ప్రియ కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు,మంత్రుల ఓదార్పు

– రూ.15 లక్షల ఆర్థిక సాయం,స్థలం మంజూరుకి హామీ



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లెకి చెందిన ఏడేళ్ల బాలిక రిషికప్రియ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో బాలిక తల్లిదండ్రులుబుధవారం అమరావతిలో మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ముఖ్య మంత్రి బాధిత కుటుంబాన్ని పరామర్శించి15 లక్షల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు,ఇంటి స్థలము మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి సహ కారం అందిస్తామని బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు ఆమీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు.రిషిక ప్రియా ఘటన చాలా బాధాకరమని,ఆరోజు తాను అసెంబ్లీలో ఉండి ప్రతిక్షణం వారి తల్లిదండ్రులతో హోంమంత్రి అనిత,విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుతో మాట్లాడించి,బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి నేడు బాధిత కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిపించి ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబానికి అండగా ఉన్నామని భరోసా కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.బాధిత కుటుంబ సభ్యులను తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడుశ్రీరామ్చినబాబు హోంమంత్రి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,బిసి జనార్ధన్ రెడ్డిల వద్దకు తీసుకెళ్లారు.ఘటన జరిగిన రోజు శ్రీరామ్ చినబాబు పూర్తిస్థాయిలో అండగా నిలిచినవిషయాన్నిచిన్నారికుటుంబ సభ్యులు మం త్రులకు వివరించగా ప్రత్యేకంగా ప్రశంసిం చారు. ధైర్యంగాఉండాలనిమీకుటుంబానికి అని న్నివేళలా అండగా ఉంటామని మంత్రులు హామీ ఇచ్చారు.



# ఎన్నో ఏళ్ల విద్యుత్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులు



**బద్వేల్ మేజర్న్యూస్ :** బద్వేల్ మున్సి పాలిటీ పరిధిలో ని వెంకటయ్య నగర్ లో విద్యుత్ వినియోగదారులు అధికారులు గత కొద్దిరోజులుగా వెంకటయ్య నగర్ వీధిలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు ఉన్నత అధికారులకు సమాచారం తెలపడంతో అదే విధంగా రానున్నవేసవికాలం దృష్టిలో పెట్టుకొని వెంకటయ్యనగర్లోని విద్యుత్ వినియోగ దారులు ఇబ్బందులకు గురికాకుండాకొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడ ంతోఓవర్ లోడ్ సమస్యతో విద్యుత్ కష్టాలు తీరినట్లే అని వెంకటయ్య నగర్ వాసులు ఆనందంవ్యక్తంచేశారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యను గుర్తించి వెంటనేనూతన ట్రాన్స్ఫారాన్ని అమర్చిన విద్యుత్ అధికారులు డీఈఈ కులా యప్ప మరియు ఏఈ శివకుమార్ లైన్మెన్ రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు

# సర్వోదయ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన తపస్య పాఠశాల విద్యార్థులు




**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి మండలం కే రెడ్డి వారి పల్లి నందు గల తపస్య పాఠశాల విద్యార్థులు బుధవారం సర్వోదయ వృద్ధాశ్రమాన్ని సందర్శిం చడంజరిగింది.రీ హ్యాబిటేషన్ ఆఫీసర్ (పునరావాస అధికారి) ఎం శ్రీకాంత్, వికలాంగులు మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ కలెక్టర్ ఆఫీసు వారు తపస్య పాఠశాల ను సందర్శించి నేటి కాలంలో వయసు మీద పడిన తల్లిదండ్రులను వారి పిల్లలు వృద్ధాశ్రమాలకు తరలించేస్తున్నారని కావున వారు ఒంటరితనంగా జీవిస్తున్నారని అన్నారు . ప్రతి విద్యార్థి తమ అవ్వ, తాతల ను తమ పరిధిలో ఉంచుకోవాలని వారి ఆలనా పాలన మన కర్తవ్యం అని సలహాలు ఇచ్చారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు వారి అవ్వ,తాతలతో తప్పనిసరిగా 28 నిమిషాలు గడపాలని సూచనలు ఇచ్చారు వారు చెప్పే నీతి కథలద్వారా మరింత జ్ఞానం పొందవచ్చని వారు ఒంటరిగా లేకుండా సంతోష పరచవచ్చని తెలియజేశారు.అనంతరం పాఠశాలకు సమీపంలో గల సర్వోదయ వృద్ధాశ్రమాన్ని విద్యార్థులతో కలిసి సందర్శించి వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు వృద్ధులకు ఆశ్రమంలో పండ్లు తినబండారాలనుపంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకరస్పాండెంట్ఎంరామాంజులు నాయుడు క్యాంపస్ ఇంచార్జి ఎం శివప్రసాద్ , ప్రధానోపా ధ్యాయులు మాధవి, ప్రేమలత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన కడప జిల్లా వాలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి



**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గానికి చెందిన నల్లపురెడ్డి ప్రశాంత్ రెడ్డిని కడప జిల్లా వాలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన సందర్భంగా బుధవారం పులివెందుల పార్టీ కార్యాలయం లో తమ ప్రియతమ నాయకులు మాజీ సిఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని, కడప పార్లమెంటు సభ్యులు వైయస్అవినాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశాడు.

# భవిష్యత్ బ్యాంకర్లకు ప్రత్యక్ష అనుభవం

జెడ్పిహెచ్ఎస్ ఎస్ మైదుకూరు విద్యార్థుల పారిశ్రామిక సందర్శన




**మైదుకూరు మేజర్న్యూస్ :** జెడ్పిహెచ్ఎస్ మైదుకూరులో బిఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్ , ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్సు) వృత్తి విద్యలో భాగంగా విద్యార్థులకు ప్రాయోగిక అవగా హన కల్పించేందుకు మంగళవారం పారిశ్రామిక సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్శనను స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా వైఎస్ఆర్ నగర్ శాఖ, కడప రోడ్, మైదుకూరులో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎం.డి. ఇలియాస్ అహమ్మద్ ప్రోత్సాహంతో, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాముడు మార్గ దర్శకత్వంలో బిఎఫ్ఎస్ఐ వృత్తి శిక్షకుడు తేజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సహ వృత్తి శిక్షకులు ఎస్. మధురిమ, జె. గురుమోహన్ ఆర్ట్స్ ఉపాధ్యాయులు ప్రభాకర్ పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సిబ్బంది కార్యదర్శి గోసెట్టి రామమోహన్ సమ న్వయం చేసి పూర్తి సహకారం అందించారు. శాఖ మేనేజర్ శ్రీమతి పి. శర్మిల విద్యార్థులకు బ్యాంక్ పనితీరు, ఖాతా ప్రారంభ విధానం, రుణాల మంజూరు ప్రక్రియ, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, యూపీఐ మరియు ఏటీఎం వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా మైక్రో ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్గా తమ బాధ్యతలు, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయం, గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతలో బ్యాంకుల పాత్ర వంటిఅంశాలను వివరించారు.విద్యార్థులు బ్యాంక్ లోని డిపాజిట్, లోన్, కస్టమర్ సర్వీస్ మరియు క్యాష్ విభాగాలను పరిశీలించి ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక సాక్షరత పెరిగి, బ్యాంకింగ్ రంగంపై ఆసక్తి అభి వృద్ధిచెందింది.భవిష్యత్తులోఉద్యోగా వకాశాలపై స్పష్టమైన దృక్పథం ఏర్పడిందని ఉపా ధ్యాయులు తెలిపారు.చివరగా,శాఖమేనేజర్ శ్రీమతి పి. శర్మిల పాఠశాలతరఫున కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్ర మంవిద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలి చిందని ప్రధానోపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.



# ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు

వైఎస్ఆర్సిపి కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి



**కడప మేజర్ న్యూస్ :** ఇండియా– బాల్టిక్స్ పార్లమెంటరీ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడిగా వైఎస్ఆర్సిపి ఎంపీ మిథున్ రెడ్డి నామినేట్ చేసిన లోక్సభ స్పీకర్ ఓం బిర్లా 18 వ లోక్ సభలో ఇండియా – బాల్టిక్స్ పార్లమెంటరీ ఫ్రెండిప్ గ్రూప్ అధ్యక్షుడిగా వ్యవహరించనున్న డేరింగ్ డాషింగ్ డైనమిక్ నాయకుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి తిరుపతిలో తన నివాసంలో కలిసి న వైఎస్ఆర్సిపి కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డిఆర్థికశుభాకాంక్షలుతెలియజేస్తూ... ఇలాగే మరిన్ని పదవులు అధిరోహించి ప్రజలలో మరింత మంచి పేరు తెచ్చుకోవాలని ఆ దేవుని కోరుకుంటూన్నాను.

# వైవియూలో జాబ్ మేళా' నిర్వహణ..

**పెండ్లిమర్రి, మేజర్న్యూస్** : యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఈ నెల 27 వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, వై వి యు ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య విజయణభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాబ్ మేళాలో వివిధ కంపెనీలైన ఎల్ఐసి, యాక్సిస్ బ్యాంక్, జోయా లూకాస్, డోనో బిపిఓ, ఐటీ సొల్యూషన్స్, భారత్ బయోటెక్, స్నిడర్ ఎలక్ట్రిక్, క్యూస్ కార్ప్, ఏ.ఐ.ఎల్ డిక్సన్, ఎలసి, గ్రీన్ టెక్ చాతుర్య, పాక్స్ కాన్, జీఎం మ్యాన్ వర్క్ సొల్యూషన్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, అడ్వడిసి ఛానల్ ప్లే వంటి 13 కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకా శాలు కల్పిస్తాయన్నారు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఆ పైన చదువుకున్న వారు అర్హులన్నారు. అభ్యర్థులు బయోడేటాతో పాటు సర్టిఫికెట్లను కూడా వెంట తీసుకొని జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం6300125455( నరసింహులు, స్కిల్ డెవలప్మెంట్), 94405 16153(ఆచార్య విజయభారతి డైరెక్టర్ ప్లేస్మెంట్ సెల్ వై వి యు) నెంబర్లను సంప్రదించాలని సూచించారు..

# ఎన్ఆర్జిఎస్పై అవగాహన కార్యక్రమం



**నందలూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం 2025లో పార్లమెంటు లో తీసుకొచ్చినవిక్షిత్ భారత్ అసిరిక గ్రామీణ ఆమోదిం చడం జరిగింది. మహాత్మ గాంధీ ఉపాధి హామీకి పేరులో మార్పులు చేసిన కేంద్ర ప్రభుత్వం దానిని విక్షిత్ భారత్ జీరాంజీ ఉపాధిహామీ పథకంలి గా మార్చబడింది. అందులో భాగంగా మండలంలోని అన్ని పంచాయతీ లలో ఏప్రిల్ 1 నుండి ఈ ప్రతి గ్రామంలో ఉపాధిపని చేసేవారికిఅవగాహనకల్పించేకార్యక్రమంచేయాలని నిర్ణయించడం జరిగింది. ఈనెల 25 నుండి మార్చి 26 వరకు ఒకో వారం ఒక పంచాయతీలో కార్యక్రమం వివరాలు ఉపాధి శ్రామికులకు వివరించాలని తెలియజేశారు.

# టిబి రోడ్డు 2 పిహెచ్సీని సందర్శించిన డిపిఎంఓ



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి రోడ్డు 2ను బుధవారం జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ (డిపిఎంఓ) డాక్టర్ జానపాటి ప్రవీణ్ కుమార్ విజిట్ చేసారు. సిబ్బందికి ఈహెచ్ఆర్, ఏబిహెచ్ఏ, ల్యాబ్, ఫార్మసీ గురించి అడిగి తగు సూచనలు చేశారు. అన్ని ఇండికేటర్స్ 100% ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదండరాం, సిఓఎం వి సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల సమావేశంలో సమస్యల వెల్లువ

■ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలన్న జడ్పిటిసి ■ బిల్లులు మంజూరు కాలేదని సర్పంచుల ఆవేదన ■ తమ హయాంలో జరగని పనులకు నిధులు మంజూరు చేయలేం



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి అధ్యక్షతన ఎంపీడీవో సుజాతమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న 17 ప్రభుత్వ శాఖలలోజరుగుతున్నఅభివృద్ధి పనులు, పరిష్కరించాల్సిన సమస్యలను ఆయా శాఖల మండల కార్యాలయాల అధికారులతో చర్చించడం జరిగింది. అయితే పలు శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చ వచ్చినప్పుడల్లా పలువురు ప్రజాప్రతినిధులు వారి సమస్యలనుఅధికారులకుచెప్పుకొచ్చారు. అందులో ముఖ్యంగా... పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోండి ఎంపీడీవో కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సెలవు పై వెళ్లిన చింతరాజుపల్లి పంచాయతీ కార్యదర్శి చైతన్య పై చర్యలు తీసుకోవాలని ఒంటిమిట్ట జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి మండల సమావేశంలో అధికారులను కోరారు. దీనికి ఎంపీడీవో స్పందిస్తూ తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సెలవు పై వెళ్లిన కార్యదర్శి చైతన్య పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.

**చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయండి :** కొండ మాచపల్లి, సాలాబాదు పంచాయతీలలో సర్పంచులు మేరువ శివ నారాయణ, స్వర్ణలత చేసిన పనులకు బిల్లులు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు మంజూరు కాకపోతే తదుపరి చేయాల్సిన పనులకు తమకు ఎక్కడి నుంచి నిధులు సమకూర్తాయని ప్రశ్నించారు. మా హయాంలో జరగని పనులకు బిల్లులు మంజూరు చేయలేంతమ హయాంలో జరగని పనులకు మేము బిల్లులు మంజూరు చేయలేమని సర్పంచ్ అడిగిన ప్రశ్నలకుఎంపీడీవోసుజాతమ్మ,డిప్యూటీఎంపీడీవో చలపతి సమాధానం ఇచ్చారు. మా హయాంలో జరగని పనులకు మేము బిల్లులు మంజూరు చేస్తే, భవిష్యత్తులో మేము బిల్లులుమంజూరు చేసినపనుల్లోఅవకతవకలు జరిగి ఉంటేవాటి వల్ల ఇబ్బంది పడాల్సి వస్తుందని చెప్పుకొచ్చారు.

**చెరువు కాలువలను పునరుద్ధరణ చేయండి :** కంప చెట్లు, పిచ్చి మొక్కలతో నిండిన ఒంటిమిట్ట చెరువు కాలువలను పునరుద్ధరణ చేసి రైతులకు చెరువు నీరును అందించాలని ఒంటిమిట్ట చెరువు వైస్ ప్రెసిడెంట్ యానాదయ్య ఉపాధి ఏపీవోను కోరారు. దీనికి రెండు రోజుల్లో చెరువు కాలువ పనులను ప్రారంభిస్తామని ఏపీఓ శివ శంకర్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**నిధులు కేటాయిస్తే చెరువు కట్టపై ముళ్ళ చెట్లను తొలగిస్తాం:** ఒంటిమిట్ట చెరువు కట్ట పొడవున ఉన్న ముళ్ళ చెట్లను తొలగించి బ్రహ్మోత్సవాలకు శుభ్రంగా ఉంచాలని ఒంటిమిట్ట జల వనరుల శాఖ ఏఈ కిషోర్ ను పలువురు కోరగా టీటీడీ నిధులు కేటాయిస్తే తప్పక తొలగించి శుభ్రం చేస్తామని ఏఈ తెలిపారు.




**క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించండి...** క్యాన్సర్ వ్యాధుల పట్ల కొండ మాచుపల్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచ్ మెరువ శివ నారాయణ మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భావనను కోరారు. వ్యాధుల పట్ల ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తామని డాక్టర్ భావనసర్పంచ్ కోరికమేరకుసమాధానం ఇచ్చారు. కార్యక్రమంలోమండలంలోని అన్నిశాఖల అధికారులు, ఎంపీటీసీలుపిడుగురామలక్ష్మమ్మ,సుంకేసులభాష, సర్పం చులు మేరువ శివనారాయణ,స్వర్ణలత,కత్తి సుజాత పాల్గొన్నారు.

## నేడు మఠాధిపతులు శ్రీశ్రీవీరధర్మజ వేంకటాద్రి స్వాములకి పట్టాభిషేక మహోతవం

**మఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి భక్తులకు ఆహ్వానం - అంగరంగ వైభవముగా వేద పండితుల ఆశీర్వచనములతో పీఠాధిపతి పట్టాభిషేకం**



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** నేడుమఠాధిపతులు శ్రీశ్రీవీరధర్మజ వేంకటాద్రి స్వాములకి పట్టాభిషేక మహోతవం కార్యక్రమానికి రావాలంటూ మఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి భక్తులకుఆహ్వానంపలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కందిమల్లయ్య పల్లె గ్రామంలో వెలసి యున్న బ్రహ్మంగారిమఠం పుణ్యక్షేత్రము లో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వంశీకులు 8వ తరం 12వ పీఠాధిపతిగా శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములు వారువేద పండితులఆశీర్వచనములతోఓపీఠాధిపతి పట్టాభిషేకం కార్యక్రమాన్ని వైభవముగా నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి తెలిపారు. గత ఈ వైభవాన్ని వేద పండితుల నిర్ణయం మేరకు ఇంతటి మహోత్తరమైన కార్యక్రమాన్నిబ్రహ్మంగారి మఠం లో 24,25, 26 తేదీలలో మఠం ప్రాంగణంలో జరుగు నూతన మఠాధిపతి పట్టాభిషేకానికి కార్యక్రమానికి సంబంధించి అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో వీరబ్రహ్మేంద్ర స్వామి అష్టోత్తర శతమానాలుతో ఆధ్యాత్మిక పద్దతిలో అనగా వైదిక ఆగమశాస్త్రపద్ధతిలోజరుగుతుందన్నారుపూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మఠాధిపతి పట్టాభిషేకం చివరి రోజు 26వ తేదీ శ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములు సింహాసనముపై అధిరోహించి పట్టాభిషేక కార్యక్రమం అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తారని కాబట్టి కార్యక్రమానికి అందరూఆహ్వానితులేనని మఠాధిపతి తమ్ముడు శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తులకు పిలుపునిచ్చారు. రేపు అనగా గురువారం 26వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 1.30 గం.మధ్యలో స్వర్ణ కిరీట ధారణతో మఠాధిపతి సింహాసనం అధిష్టించే ఆధ్యాత్మిక కార్యక్రమంనిర్ణయించిన ముగ్గురు ఆధ్యాత్మిక వేత్తలతో కిరీటధారణ ఉంటుందని ఆయన తెలియజేశారు. గణపతి మండపం ముందు ఏర్పాటు చేయనున్న వేదికపై సింహాసన సమయంలో తదుపరి పల్లకిలో మహాద్వారం దగ్గరకు విచ్చేసి భక్తులకు శిష్యులకు జనులకు మఠాధి పతి దర్శనం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సమయంలో మఠాధి పతితో కరచాలనం కానీ ఫోటోలు కానీ మఠాధి పతి ప్రతి నమస్కారం కానీ ఉండవనితెలిపారు. ఈకార్యక్రమం పూర్తి ఆధ్యాత్మిక పద్ధతిలో అనగా వైదికఆగమ శాస్త్రపద్ధతిలో జరుగుతుందన్నారు. స్వామివారి పట్టాభిషేక మహోత్సవానికి భక్తుల ఒదరూ పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## భక్తితో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయి

- మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి
- ఆలయాల అభివృద్ధితో ఆధ్యాత్మిక చైతన్యం విస్తరిస్తుంది
- శ్రీనందీశ్వర ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో వైఎస్ జగన్
- వేదపండితుల నైతృత్వంలో ప్రత్యేక పూజలు
- భారీగా తరలి వచ్చిన భక్తులు, అభిమానులు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** భక్తీ మార్గం ద్వారా శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయని వైఎస్ఆర్సీపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ బుధవారం నందిపల్లిలో వెలసిన నూతన విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితుల నేతృత్వంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొని భక్తీ శ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు. వైఎస్ జగన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుందని, దేవాలయాలు సంస్కృతి, సంప్రదాయల ప్రతికలని వెల్లడించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకీ నిదర్శనమన్నారు. నందీశ్వరుడి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి, కన్వీనర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి, వేంపల్లె మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, నందిపల్లి సర్పంచ్ మారం సులోచనమ్మ, శ్రీనందీశ్వర ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, ఇతరత్రా ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# మంచి పాలనలో నిండు కుండలా చెరువులు

■ ప్రతి నీటి బొట్టు ఒడిసి పడదాం ■ మన్నూరు చెరువుకు జల హారతి ■ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్;** ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం నాడు మన్నూరు చెరువు గంగ హారతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గంగ హారతికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా సర్కార్ పాపాలు మనకు శాపంగా మారాయని, వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థని ఐసీయూలకు తెచ్చామని చమర్తి జగన్ మోహన్ రాజు వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు పారించాలని చంద్రబాబు అనుకుంటే, జగన్ రెడ్డి మాత్రం రప్ప రప్ప అంటూ రక్తం పారించాలని చూస్తున్నారని జగన్ పై చమర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు డి.ఈ జగదీష్, ఏఈ మధుసూదన్ రాజు,క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, మన్నూరు నీటి సంఘం అధ్యక్షులు రామ చంద్రయ్య,మన్నూరు సొసైటీ చైర్మన్ ముళ్ళగూరి





సుబ్రహ్మణ్యం నాయుడు,సొసైటీ డైరెక్టర్ బండారు రెడ్డి శేఖర్ గౌడ్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి,మండల పార్టీ అధ్యక్షులు రవి కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుకొండూరుశరత్‌కుమార్ రాజు ,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,హస్తివారి పల్లె రామ్మోహన్,జై కృష్ణంరాజు, రాజేష్, రామచందర్ రాజు, జగదీశ్వర్ రాజు,ఎల్ఐసి వెంకటరాజు,మాజీఅధ్యక్షులుసుబ్బరాజు నరసింహరాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్ విజయమ్మను కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాచమల్లు రవిశంకర్ రెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** హైదరాబాద్ లో లోటస్పాండ్‌లో వై.యస్.విజయమ్మను వారి స్వగృ హంలో కలిసి జగనన్న పాదయాత్ర పై తానురచించిన"జగన్నాధుని జనయాత్ర" పుస్తకాన్ని అందజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిరాచమల్లురవిశంకర్‌రెడ్డి ఈ కార్యక్రమం లో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి,వైస్సార్సీపీకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒడిషాలో చారిత్రాత్మక ప్రదేశాల సందర్శన మధుర జ్ఞాపకం

– సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఒడిషా రాష్ట్రం భువనేశ్వర్ నగరంలో 2026న ఫిబ్రవరి 22,23 తేదీలలో ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ జాతీయ సమావేశం ముగిసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్,చుట్టుప్రక్కల విహరయాత్ర స్థలాలు దర్శించుకోవడం జరిగిందని సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ తెలిపారు.ఇందులో ముఖ్యంగా రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయలు తెలుసుకున్నామన్నారు. ఆలిండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ జాతీయ జాయింట్ సెక్రటరి వీరారావు,ఎపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ, సత్యసాయి జిల్లా నాయకులు నాగేంద్రరెడ్డి,కసిరెడ్డి శ్రీనివాసులు తదితరులు కలసి వివిధ పుణ్యక్షేత్రాలు,చారిత్రాత్మక ప్రదేశాలు దర్శించుకున్నానని తెలిపారు.మొదట లింగ రాజ్ దేవాలయము కందగిరి,కెల్స్ (గుహలు), ఉదయగిరి,దవళగిరి దర్శించుకోవడం జసరిగిందన్నారు.అనంతరం కోణార్క్ దేవాలయాన్ని,పూరి జగన్నాథ్ దేవాలయము దర్శించుకున్నామన్నారు.కానీ సీనియర్ సిటిజన్లకు చేదు అనుభవం ఎదురైంది.ఎందుకంటే భారతదేశంలో అన్ని దేవాలయాల్లో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక్క్యూలైన్వుంటేపూరిజగన్నాథ్ దేవాలయంలో వయో వృద్ధులుగా చాలా ఇబ్బంది పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా ఒరిస్సా రాష్ట్రఅధ్యక్షులకు పూరి జగనాథ్ లోపభూయిష్టమైన క్యూలైన్ విదానంలో మేమంతా చాలా ఇబ్బంది



పడ్డాము.కానీదైవదర్శనంఅనంతరం మాకు చాలా చాలాఆనందం కలిగిందని,ఒరిస్సా పూరి జగన్నాథ్ దేవాలయంలో సినియర్ సిటిజన్స్ కోసం ఆలయ ట్రస్ట్ సభ్యులతో సంప్రదించి,సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక క్యూ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు.అదేవిధంగా చంద్ర వాగ బీచ్,రామమందిరం,సాక్షి గోపాల్ ఆలయాలను దర్శించుకోవడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ,ఈ పర్యటన సీనియర్ సిటిజన్లకు,తనకు మధుర జ్ఞాపకాలను అందించిందని వెల్లడించారు.

# ఈనెల 28న యంగ్ ఇండియా సేవ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం..




**పెద్దతిప్ప సముద్రం, మేజర్న్యూస్ :** యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైదేహి హాస్పిటల్ వారి సహకారంతో పెద్ద తిప్ప సముద్రం బూర్లపల్లిలోని స్థానిక జెడ్పీ హైస్కూల్ నందు శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాట్లు చేస్తున్నట్లు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ బుధవారం పేర్కొన్నారు. ఈ వైద్య ఉచిత వైద్య శిబిరంలో క్యాన్సర్. గుండె. భి పి. షుగర్. కీళ్లు. ఎముకలు. కిడ్నీ గ్యాస్ట్రో ఎంట్రాలజీ. ఈ.ఎన్.టి వ్యాధులతో బాధపడుతున్న వారు మరియు (ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్నవారు) అనుభవమున్న వైద్య నిపుణులతో చికిత్సను నిర్వహించబడునని అదేవిధంగా ఈ. సి.జి. క్యాన్సర్ స్కానింగ్. బిపి.ఆర్బిఎస్ టెస్ట్ లు ఉచితంగా నిర్వహించబడును అందరూ ఈ ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు.

# బ్రహ్మశీ గారి మఠం బయలు దేరిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు

**కలసపాడు మేజర్ న్యూస్ :** పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. కలసపాడు మండలం నుండి ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎమ్మెస్ ఎఫ్ అనుబంధ సంఘాలు కలిసి. కలసపాడు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుల ఒద్దెపోగు తిమోతి మాదిగ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠములో జరిగిన జంట హత్యలను ఖండిస్తూ దళితుల నిరసన సభకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం ఎస్పి మండల అధ్యక్షులు గుడిమే రామ్మోహన్ మాదిగ తెల్లపాడు సర్పంచ్ ఓ జయన్న మాదిగ ఎం ఎస్ పి కార్యదర్శి ఓ అగస్టీన్ మాదిగ ఒద్దె పోగు రమేష్ మాదిగ ఓ ప్రసన్న కుమార్ మాదిగ ఎం జయన్న కందుల ఓబులేసు మాదిగ ఓ అజిత్ కుమార్ మాదిగా ఓ సుధాకర్ మాదిగ ఓ నవీన్ కుమార్ మాదిగ కే మహేష్ మాదిగ ఓ అశోక్ మాదిగ ఓ రవీంద్ర ప్రసాద్ మాదిగ ఓ సునీల్ కుమార్ మాదిగ పాల్గొన్నారు

# వైయస్సార్సీపి బలోపేతానికే నూతన కమిటీలు ఏర్పాటు

– వైకాపా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ అహ్మద్ వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** క్షేత్రస్థాయిలో వైయసార్సీపిని బలోపేతం చేయడానికే నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వైకాపా జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు.బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని వైసిపి పార్టీ ఆఫీస్ గెస్ట్ హౌస్ నందు బి.కొత్తకోట పట్టణం పరిధిలోని వైయస్సార్సీపి పార్టీ 19 విభాగాలికి సంబంధించి కమిటీలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.పార్టీకి నిస్వార్ధంగా సేవలు అందించే వారికి పదవులలో తగిన ప్రాధాన్యత ఉంటుం దన్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గం వైసీపీ నాయకులు,కార్యకర్తలకు ఎమ్మెల్యే ద్వారకన్న అన్నివేళలా అండగా ఉంటున్నారని కొనియాడారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కార్యకర్తలకు ఆర్థిక సహాయం చేస్తూ తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారన్నారు.బి.కొత్తకోట పట్టణం పరిధిలోని వార్డులకు 19 విభాగాలకు సంబంధించి అభ్యర్థులను నియమితులైన వారు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ విజయమే లక్ష్యంగాముందుకుసాగాలనిసూచించారు. అదే విధంగా ఇప్పటినుండే ఒక ప్రణాళికను రూపొందించుకుని 2029లో తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా మూడోసారి ద్వారకనాథ్ రెడ్డిని,ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిను రెండోసారి గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, వైయస్సార్సీపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ ఫయాజ్, వైసిపి టౌన్ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నకృష్ణ,మాజీ ఉపసర్పంచ్ మాలిక్, మాజీ సచివాలయ కన్వీనర్ అంజమ్మ, లక్ష్మీ, గుమ్మడికాయల చాంద్ భాషా, కో-ఆప్షన్ మెంబర్ నాసర్, మండల వైసిపి నాయకులు,పాగొండ రఫీ, బీసీ కాలనీ బావ జాన్, సబ్జీ, నక్క సంతోష్,పవన్ రాయల్, జయ, తరుణ్ రెడ్డి, ఇందిరమ్మ కాలనీ కరుణాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# వడ్డెర్లు అన్నిరంగాలలో అద్వితీయ ప్రగతి సాధించాలి

– వడ్డెర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

– ఏపీ వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లె ఈశ్వర్ వడ్డెర



**మదనపల్లె,మేజర్న్యూస్ :** వడ్డెర్లుఅన్నిరంగాలలో ప్రగతి సాధించాలని, వడ్డెర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ వడ్డెర కార్పొరేషన్ఛైర్మన్ మల్లె ఈశ్వర్వడ్డెర పేర్కొన్నారు.రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం శ్రీపద్మావతి కళ్యాణ మండపం నందు వడ్డెర సంఘం నాయకులు,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జరిపిటి రెడ్డెప్ప అధ్వర్యంలో కార్పొరేషన్ డైరెక్టర్ దేవరింటి శ్రీనివాసులు అధ్యక్షతన వడ్డెర్ల చర్చ వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ ఈశ్వర్ మాట్లాడుతూ అర్హులైన వడ్డెర్లకు కార్పొరేషన్ రుణాలు అందేవిధంగా చూస్తామని,వెనకబడిన వడ్డెర్లను గుర్తించి వారిని అభివృద్ధిపథంలోనడిపిస్తామని స్పష్టంచేశారు.వెనుకబడిన కులాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడురాజకీయంగా,సామాజికంగావడ్డెర్లకు అండగా నిలుస్తున్నారనికొనియాడారు.ఇందులో భాగంగాఅన్నమయ్య జిల్లాలో వడ్డెర్ల సమస్యలను స్థితిగతులను వడ్డెర కుల బంధువుల సమక్షంలో చర్చిం చారు. అనంతరం జరిపిటి రెడ్డెప్ప మాట్లాడుతూ వడ్డెర్ల వెనుకబాటుతనాన్ని గుర్తించి వారికిఅండగానిలవాలన్నారు.అర్హులైన వారికి కార్పొరేషన్ రుణాలు అందించి ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.ఇందులో భాగంగా ఛైర్మన్ ఈశ్వర్ ని పూలమాల,తలపాగతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్డైరెక్టర్లుఇడగొట్టిరెడ్డిశేఖర్(డ్యాన్సరెడ్డెప్ప),తమ్మిశెట్టి రమదేవి, జేటీపిటి దుర్గా మహాలక్ష్మి,చల్లా అనుదీప్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్,ఓర్సు వీరభాస్కర్ సీనియర్ నాయకులు వడ్డెర కుల బంధువులు పాల్గొన్నారు.







# జనరేటివ్ ఏఐపై విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన వర్క్షాప్

– హాజరైన కళాశాల ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి



**కురబలకోట,మేజర్న్యూస్ :** విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటెలిజెంట్ రోబోటిక్స్లో జనరేటివ్ ఏఐలో ఉద్భవిస్తున్న విధానాలు అనే అంశంపై ఒక వారం రోజుల వర్క్షాప్ను బుధవారం ప్రారంభించారు.ఈ వర్క్షాప్ ద్వారా విద్యార్థులకు జనరేటివ్ ఏఐపై సూత్రపరమైన అవగాహనతోపాటు ఇంటెలిజెంట్ రోబోటిక్ వ్యవస్థల్లో దాని అనువర్తనాలపై ప్రాయోగిక జ్ఞానం అందిస్తారు. వర్క్షాప్ ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణా రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆధునిక సాంకేతిక రంగాల్లో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతను వివరించారు.ఏఐ పరిశ్రమల రూపురేఖలను ఎలా మార్చుతోందో వివరించి,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎస్ గౌస్ బాషా జనరేటివ్ ఏఐ పనితీరు,దాని వినియోగాలు,ఆటోమేషన్ మరియు రోబోటిక్స్లో దాని పాత్రను వివరించారు.రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ డాక్టర్ ఎం.అంజన్ కుమార్ ఇంటెలిజెంట్ రోబోటిక్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆరోగ్య,తయారీ మరియు ఆటోమేషన్ రంగాల్లో ఏఐ సమ్మిళిత రోబోట్లు చేసే సేవలను వివరించారు.పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి.వెంకటశివారెడ్డిఐదురోజులవర్క్షాప్ అనంతరం విద్యార్థులకు రోబోటిక్ వ్యవస్థల పనివిధానం మరియు రోబోటిక్ ఇంటెలిజెన్స్లో జనరేటివ్ ఏఐ పాత్రపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని తెలిపారు.కళాశాల ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను ఉత్సాహపరుస్తూ ఈ వర్క్షాప్ను భవిష్యత్ వృత్తి అవకాశాలకు ఉపయోగపడేలా మలచుకోవాలని సూచించారు.ఈ వర్క్షాప్ కన్వీనర్లుగా సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఆర్.వసంత్ సెల్వకుమార్,ఏఐ అండ్ డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వి.హేమశ్రీ మార్గదర్శనం చేస్తున్నారు.ఈ కార్యక్రమ సమన్వయకర్తగా పి.విశ్వనాథ రెడ్డి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జనరేటివ్ ఏఐ, ఇంటెలిజెంట్ రోబోటిక్స్ మరియు వాటి వాస్తవ ప్రపంచ అనువర్తనాలపై విలువైన జ్ఞానం పొందుతారన్నారు.ఏఐ మరియు రోబోటిక్స్ రంగాల్లో వృత్తి లక్ష్యాలు కలిగిన విద్యార్థులకు ఈ వర్క్షాప్ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని భావిస్తున్నారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత పశువైద్య శిబిరం

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** ప్రొద్దుటూరు వెటర్నరీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు మండలం గొరిగనూరు గ్రామంలో బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక ఉచిత పశువైద్య శిబిరం విజయ వంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో మొత్తం 62 పశువైద్య కేసులకు చికిత్స అందించబడింది. గైనకాలజీ, మెడిసిన్, సర్జరీ సంబంధిత వ్యాధులతో పాటు డీ-వార్మింగ్డీ-టిక్కింగ్కార్యక్రమాలు నిర్వహించబడినవి. గ్రామీణ రైతుల పశువులకు అవసరమైన లివర్ టానిక్స్ మరియు కాల్షియం సప్లిమెంట్స్ ఉచితంగా పంపిణీ చేయబడినవి. రైతులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువుల ఆరోగ్యంపైఅవగాహనపొందారు. ఈ కార్యక్రమంలో విర్బాక్ ఫార్మా కంపెనీ ప్రతినిధులు కూడా పాల్గొని సాంకేతిక సహకారం అందించారు. ఈ శిబిరంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి. ఇందిర అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి,



వెటర్నరీ డాక్టర్ డాక్టర్ సుధా కర్, ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ గ్రీష్మ, పీజీ విద్యార్థులు డాక్టర్ మణీషా, డాక్టర్ అభినేత్రి, డాక్టర్ దిలీప్, ఎన్ఎస్ఎస్వాలంటీర్లుపాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పశువుల ఆరోగ్య పరిరక్షణకు ఎన్ఎస్ఎస్ యూనిట్కట్టుబడిఉందని నిర్వాహకులు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో ఒక నిరుపేదకు నివాస గృహాలు ఇచ్చిన దాఖలాలు లేవు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నప్పటికీ నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఒక్క హౌసింగ్ బిల్డింగు ఇవ్వకపోవడం అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ హెచ్చరిక చేశారు . బుధవారం హౌసింగ్ టిట్కో గృహాలపై మరియు జగనన్న కాలనీలపై బుధవారం భగత్ సింగ్ నగర్ లోని పార్టీ కార్యాల యంలోసమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మొదటి క్యాబి నెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఎవరు ఉండ కూడదని అందరికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలయికతో కేంద్ర ప్రభుత్వం రెండు లక్షలు రూపా యలు రాష్ట్ర ప్రభుత్వం 1,80,000 తో అలాగే పట్టణ కేంద్రాల్లో రెండు సెంట్లు గ్రామీణప్రాంతాలలోమూడు సెంట్లు చొప్పున కేటాయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గృహాలు నిర్మిస్తామని హామీ ఇచ్చి నేటికి 20 నెలలు అవుతున్నప్ప టికీ ఏ ఒక్కరికి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు కూటమి ప్రభుత్వం అర్భాటపు ప్రకటనలు తప్ప ఆచరణ శూన్యం అన్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కొండతిప్పల్లో స్థలాలు ఇచ్చారని ఎగతాళి చేసిన కూటమి నాయకు లు మీరు సాధించింది ఏమిటని వారు ప్రశ్నించారు ఇప్పటికే జగనన్న కాలనీలు అయినటువంటి సిద్ధమగుడి దగ్గర ఉర్లోపల్లి గుంత పల్లి భాకరాపేట దగ్గర అక్కడఉన్న కాలనీలలో నిధులు కేటాయించి అసంపూర్తిగా ఉన్న బిల్డింగులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు 2014 2019 తెలుగుదేశం ప్రభుత్వంలో తెలుగంగ రోడ్ లోని టిడ్కో ఇళ్ల కోసం వందలాది మంది 30 వేల నుండి లక్ష రూపాయల వరకు డిపాజిట్లు చేనప్పటికీ నేడు మళ్ళీకోటయ్యప్రభుత్వం వచ్చినప్పటికీ వాటి ఊసే ఎత్తకపోవడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాలలో అర్హులను గుర్తించి పట్టణ కేంద్రాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు కేటాయించకపోతే మరో భూ పోరాటానికి ప్రజలను చైతన్య పరచి భూ పోరాటం నిర్వహిస్తామ ని హెచ్చరిక చేశారు ఈ సమావేశం లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు కే జగయ్య, బి అనిల్ కుమార్, బద్వేలు ఏరియా కార్యవర్గ సభ్యులు, రామరాజు, జయరామరాజు, కే బాబు, టి చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు

- కూటమి ప్రభుత్వం మొదటి క్యాబినెట్‌లోనే పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు హామీ ఏమైంది
- జగనన్న కాలనీల పైన వివక్షత చూపకుండా నిధులు మంజూరు చేసి కాలనీలను పూర్తి చేయండి
- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్

## ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా కొమ్మద్ది ఈశ్వరయ్య ఎన్నిక

- వీఆర్ఏలకు పే స్కేల్ సాదనే ధ్యేయంగా ఉద్యమిస్తా
- కార్మికుల సమస్యల పరిష్కారం కై రాజీలేని పోరాటం సేస్తా

**కడప మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఆఫ్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) కడప జిల్లా కార్యదర్శిగా వీ.ఆర్.ఏ సంఘం రాష్ట్ర నేత కొమ్మద్ది ఈశ్వరయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి తెలిపారు. కడపలో సోమవారం జరిగిన జిల్లా మహాసభలోఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన కొమ్మద్ది ఈశ్వరయ్య మాట్లాడుతూ జిల్లాలో వీఆర్ఏలు, అంగన్వాడీ, ఆశ వర్కర్స్, భవనిర్మాణ ఆటో వర్కర్స్ మొదలగు సం



ఘటిత అసంఘటిత కార్మికుల యొక్క సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల యొక్క సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఎక్కడ సమస్యలు ఎదుర్కొంటేఅక్కడప్రత్యక్షఉద్యమంలో పాల్గొంటానని తెలిపారు. వీఆర్ఏలకు పే స్కేల్ వచ్చేంత వరకుపోరాటంచేస్తానని,కార్మికులకుకనీస వేతనములకైఉద్యమబాట పడతామన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా నన్ను ఎన్నుకునందుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వం కు కృతజ్ఞతలు తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నిమెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ డాక్టర్. రమేష్ బాబు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి క్యాన్సర్ పైన అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమం నందు డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ సమాజం నందు క్యాన్సర్ మహామరి ఇస్తారముగా వ్యాప్తి చెందుట వలన ప్రతి ఒక్క ఆరోగ్య సిబ్బంది క్యాన్సర్ పైన అవగాహన కలిగి ప్రజలను చైతన్య పరరచి క్యాన్సర్ మొదటి స్టేజీలో కనుగొనటం వలన పూర్తిగ నయమగునని భరోసా ఇవ్వాలని క్యాన్సర్ యొక్క లక్షణాలను గుర్తించి ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగించి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అర్లీ స్టేజీలు ఉన్నటువంటి క్యాన్సర్ కు సర్జరీ తోనే నయమవును అని పేర్కొన్నమైనది, సమాజంలోని ప్రజలకు మెడికేవర్ ఆసుపత్రి వారు ఉచితంగా క్యాన్సర్‌కుస్క్రీనింగ్ చేయునని, అదేవిధంగా బద్వేల్ పట్టణంలోని పరిసరాల ప్రాంతంలోని ప్రజలకు ప్రతినెల 1వ శనివారము సంజీవిని హాస్పిటల్ బద్వేల్ నందు డాక్టర్ రమేష్ అందుబాటులో ఉంటాన్ని సిబ్బందికి తెలియ జేయడమైనది ఎవరైనా క్యాన్సర్ అయినటువంటి ఆడవారిలో నోటి క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్ మరియు మగవారికి నోటి క్యాన్సర్ లంగ్ క్యాన్సర్ పోస్టేట్ క్యాన్సర్ ప్రాంక్ క్రియేస్ క్యాన్సర్ మొదలగు క్యాన్సర్స్ కు స్క్రీనింగ్ జరుపబడును ఇబ్బంది తెలియజేయడమైనది. ఈ కార్యక్రమం , డాక్టర్ వినయ్ కుమార్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్య మరియు హెల్త్ అసిస్టెంట్ జె జనార్ధన్ రావు మెడికల్ కవర్ ఆసుపత్రి సిబ్బంది మరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు పారామెడికల్ సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పాల్గొనడం అయినది.



## నేడు లక్ష్మీ పాలెం లో వైభవంగా శ్రీవారి నూతన రథానికిపూజా కార్యక్రమాలు ప్రాణ ప్రతిష్ట

**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేలు మండలంలోని లక్ష్మీపాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారికి దాతల సహకారంతో సుమారు కోటి 20 లక్షల రూపాయలు వ్యయం చేసి నూతన రథాన్ని తయారు చేయించారు గురువారం ఉదయం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా నూతన రథానికి మైసూర్ కు చెందిన శ్రీ ధ్వయ పీఠం నుండి వచ్చిన ధనురాధాస రామానుజజీయర్ స్వామి ఆధ్వర్యంలో నూతనధానికి ప్రాణ ప్రతిష్ట హోమములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు మొగదలై భరద్వాజ్ స్వామి బృందం నిర్వహిస్తున్నారు రాత్రికి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా అంకురార్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని ఆలయ చైర్మన్ సత్య సంజీవకుమార్‌తెలిపారు ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం జరుగు తుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ వారు కోరారు



## ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పోరుమామిళ్ల ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, ఆశా యూనియన్ నాయకులు రిజ్వాన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా కార్యకర్తలు ప్రజలకు ఎన్నో రకాల ఆరోగ్య సేవలు అందిస్తూ, శిశు సంరక్షణ కొరకు వారు ఎల్లవేళలా పనిచేస్తున్నారని అయితే రాష్ట్ర ప్రభుత్వం పనికి తగ్గ వేతనం ఇవ్వకపోగా పనిభారాలు అధికంగా పెంచుతూ వెట్టి చాకిరి చేయిస్తూ వాళ్లపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఆశా కార్యకర్తలకు న్యాయం చేకూరుస్తానని కనీస వేతనం అమలు చేస్తానని హామీ ఇచ్చారని, రెండు సంవత్సరాలు పూర్తి అయితున్నప్పటికీ కూడా ఇంతవరకు ఆ ఊసే ఎత్తకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని వారు తెలిపారు. సుప్రీంకోర్టు నిర్ణయాల మేరకు కనీస వేతనం అమలు చేసి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి కేశవ, అధ్యక్షులు పిరయ్య, ఖదీజా బేగం, సైదాబి, వెంకటసుబ్బమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్టకు ఏర్పాట్లు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రి పురం మండలం బిదినంచర్ల చెరువు కట్ట సమీపంలో నూతనంగా రాయితో గణపతి ఆలయాన్ని దాతల సహకారంలతో నిర్మాణం చేపట్టారు గతంలో అక్కడ గణపతి విగ్రహంనకు గ్రామస్థులు పూజలు నిర్వహించేవారట ఇక్కడి చెరువునీటితో నిండి జలకళ సంత రించు కుంది కాగా గణపతిఆలయం సమీపం నుంచి బిదినం చర్ల మైన్ రోడ్డు నుంచి దంతలపల్లి వర కు తారు రోడ్డు నిర్మాణం పనులు సాగుతున్నాయి. ఎత్తి పోత ల పథకం స్థూపం సమీపం లో ఉండడం చెరువు జలకళ తో ఉండడం వల్ల ఆలయానికి వాస్తు పెరిగినట్లు ఆధ్యాత్మిక వేత్తలు వెల్లడిస్తూ న్నారు నిర్వాహకులు ఆలయ ప్రతిష్ఠ కోసం ఏర్పాటు చేస్తున్నారు

## సొంత నిధులతో తాగునీటి సమస్య పరిష్కారం

### – స్థానిక ప్రజలు హర్షం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక గురుగు వీధిలోని ఆంధ్రా బ్యాంక్ సమీపంలో ఉన్న బోరుబావి పెప్ లు దెబ్బతిని తాగునీటి సమస్య తలెత్తింది. దీంతో ఆ వీధి ప్రజలు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఎంపిటిసి పద్మా రాజ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన తన సొంత నిధులతో సమస్య పరిష్కారానికి కృషి చేశారు. స్థానిక ప్రజలు ఎంపిటిసి చొరవ పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. తన పరిధిలో ఏ సమస్య ఉన్నదృష్టికి తీసుకొస్తేపరిష్కారానికి కృషిచేస్తామని రాజ్‌కుమార్ వెల్లడించారు.

# అడ్డగోలుగా నిధులు డ్రా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- మాజీ సర్పంచ్, జనసేన నేత పోతిరెడ్డి చలపతి**

**- కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు**



వేంపల్లె మేజర్ న్యూస్: అడ్డగోలుగా ఇడుపులపాయ పంచాయతీకి సంబంధిత నిధులను డ్రా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్, జనసేన నేత పోతిరెడ్డి వెంకట చలపతి కోరారు. బుధవారం కడప కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల ఎఓరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిభందనలకు విరుద్ధంగా పంచాయతీ కార్యదర్శి, ఆర్డబ్ల్యుఎస్ ఏఇ లు తప్పుడు బిల్లులను తయారు చేసి నిధులను అడ్డగోలుగా డ్రా చేశారని, ఆ విషయం ముందే హెచ్చరించిన తన మాటలకు లెక్క చేయకుండా అక్రమ బిల్లులు పెట్టి నిధులు డ్రా చేశారన్నారు. ఈ అడ్డగోలు, అక్రమాలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రత్యేక బృందం ద్వారా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, డ్రా చేసిన నిధులు తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాల్సిందిగా వినతిపత్రం ద్వారా విన్నవించినట్లు వెల్లడించారు.

# అమర్నాథ్ రెడ్డిని పరామర్శించిన టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి

**- బాధితుడికి 50 వేలు వితరణ**



ఓబులవారిపల్లె మేజర్ న్యూస్. ఓబులవారిపల్లె మండలంలోని బాలి రెడ్డి పల్లెలో ఎలుగుబంటి దాడిలో గాయపడిన నాగేళ్ల అమరనాథ్ రెడ్డిని పరామర్శించిన అనంతరం టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్స్ తరపున 50 వేలు ఆర్థిక సహాయం ముక్కా రూపానంద రెడ్డి అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వం తరపున కూడా అవసరమైన సహాయం అందేలా చూస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. అధికారులు దాడి కేసును విచారించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జయప్రకాశ్ , కూటమి నేతలు, గ్రామస్తులు కూడా అమరనాథ్ ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు వేడుకలు

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు పట్టణంలో జగడం పల్లె మదీనా మస్జిద్ లో రైల్వే కోడూరు పట్టణ మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమరాజు మరియు పోతురాజు నవీన్ చే ఇఫ్తార్ విందు నిర్వహించారు ఇఫ్తార్ అనంతరం పట్టణం లో ని ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని అందరి జీవితాల్లో వెలుగు నిండాలని ఆ సృష్టికర్త అయినటువంటి అల్లాహ్ ను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ వివిధ వార్డు ఇన్చార్జులు వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ జుబైర్, నార్జాల హేమరాజ్ ,పోతురాజు నవీన్, జక్రియ, ఉత్తరాది శివ ,ఆర్.ఎంమనీ మనీ, శంకర ,రాజేష్ దిలీప్, జీవా మొదలగు వారు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



# రెవిన్యూ అధికారులు అన్నిరకాల జీవోలు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలి..

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి - అన్ని మండలాల రెవెన్యూ అంశాలపై సదస్సు**



వల్లూరు (కడప), మేజర్ న్యూస్: రెవిన్యూ అధికారులు అన్నిరకాల జీవోలు, చట్టాలపై అవగాహన పెంచుకుని.. తమ పనితీరు మెరుగుపరచుకొని బాధ్యతాయుతంగా, జవాబుదారి తనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవన్ లో కడప, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహసీల్దార్లు, డీటీలు, వీఆర్వో, మండల సర్వేయర్ల తో వివిధ రకాల రెవెన్యూ అంశాలపై ఒకరోజు సదస్సు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులుగా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఆయా గ్రామాల వారిగా క్రోడీకరించుని నాణ్యమైన ప్రతిస్పందన, పరిష్కారాన్ని అందించాలన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే మన బాధ్యత అని తెలియజేశారు. భూ సమస్యల పరిష్కారంలో వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని అర్జీలను నాణ్యతగా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఎంక్వయిరీలు నిర్వహించేటప్పుడు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు. అలాగే ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ అధికారులు అసైన్డ్ భూములు, ఆర్ఓఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు, చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. అనంతరం అన్ని రెవెన్యూ అధికారులను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అందులో భాగంగా పట్టాదార్ పాస్ బుక్ పంపిణీ, పునఃసర్వే, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, రెవెన్యూ క్లినిక్ ల నిర్వహణ, ఉత్పరివర్తనలు, గ్రామాల వారీగా రెవెన్యూ ఆడిట్, మ్యుటేషన్ సర్వీసెస్ ఆడిట్, జీరో ఖాతాలు, ల్యాండ్ అలియేషన్స్, భూసేకరణ మరియు జాతీయ రహదారి ప్రాజెక్టులు, జు ఆఫీస్, =ా= కేసులను తొలగింపు, నవీకరణ, ా=జమీా ఇతరాలు.. అలాగే అందరికీ గృహనిర్మాణం, వాచ్‌డాగ్, వాటర్ బాడీలు ఢ ట్యాంక్ బెడ్‌లు, అటవీ వైవిధ్యీకరణ, 22ూా కేసులు, జనాభా లెక్కలు, కోర్టు కేసులు (ాూజమీా), గోల్డెన్ రికార్డ్స్, ాబశీ-ఎశీశీ ఝర్వ, ాూమీా పెండింగ్ తదితర అన్ని రెవెన్యూ అంశాలపై జేసీ రెవెన్యూ అధికారులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. ఎలాంటి భూములను ఎవరికి అసైన్ చేయాలి అనే అంశానికి సంబంధించి విధివిధానాలపై, రీ సర్వే, వెబ్ లాండింగ్, మ్యుటేషన్స్ మొదలైన అంశాల్లో క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు ఎదురయ్యే సమస్యలు, అనుభవాలపై సమీక్ష నిర్వహించి, ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులకు, తహసీల్దార్లకు పునశ్చరణ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్డీసిలు వెంకటేశ్వర్లు, రంగస్వామి, శిరీష, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, ల్యాండ్స్ సర్వే ఎడి శాంత రాజ్, నాలుగు రెవిన్యూ డివిజన్ల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వో లు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురు నియామకాలు...

**- అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కె. మల్లేశ్వరి రెడ్డి**

**- పెనుగొండ నియోజకవర్గం అధ్యక్షులుగా యన్. సుధాకర్ రెడ్డి**

**- తొండూరు మండలరైతు విభాగం అధ్యక్షులుగా కంబం వెంకటకృష్ణారెడ్డి**

**- జమ్మలమడుగు మహిళా విభాగం అధ్యక్షురాలుగా కర్నాటి లక్ష్మీదేవి**

**- రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**

**- సత్యసాయి జిల్లా అధ్యక్షులు అజ్జుగుంట అశోక్ రెడ్డి**

దువ్వూరు, మేజర్ న్యూస్ : అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి లు తెలిపారు. వారు మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా ఏ.సి. వెంకటరమణారెడ్డి,జమ్మలమడుగు నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులుగా సీరమ్మ గారి గోపాల్ రెడ్డి , తొండూరు మండలం రైతు విభాగం అధ్యక్షులుగా కంబం వెంకట కృష్ణారెడ్డి , జమ్మలమడుగు మహిళా విభాగం అధ్యక్షురాలుగా కర్నాటి లక్ష్మీదేవి లను నియమించినట్లు జగన్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తమ నాయకత్వంలోరాష్ట్రంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామని తెలిపారు.



## రెడ్డి సమాజం ఐక్యమే.. మన బలం

మన సేవా ప్రయాణం విజయవంతం కావా లని హృదయపూర్వకంగా కోరు కుం టున్నానని తెలిపారు. పదవులు పొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి, రాష్ట్ర రైతులువిభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లాల, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతు రిజిస్టర్ ఏపీ ఎఫ్ ఆర్ నమోదు చేసుకోండి

**– చివరి తేదీ ఫిబ్రవరి 28వ తేదీ– వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి**



దువ్వూరు, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా ఐడి నెంబర్లు రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాను పంటల బీమా అన్నదాత సుఖీభవ మరియు ఇతర సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా ఐడిని నమోదు చేసుకోవాలని రైతు తన సొంత మొబైల్ ద్వారా గాని లేదా సమీపంలోని రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి వ్యవసాయ సహాయకులు వద్ద నమోదు చేసుకోవచ్చును అని తెలిపారు.ఇందుకు కావలసిన పత్రాలు పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు, ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ కావున మండలంలోని రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ ఐడిని పొందవలెనని తెలిపారు.రైతు రిజిస్టర్ ఏపీ ఎఫ్ ఆర్ నమోదు చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఉంటుందని మండలంలోని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## పంటపొలాలకు పగటిపూటే 9 గంటలు విద్యుత్తు ఇవ్వాలి...

**– రాత్రిపూట రైతులకు ఇబ్బందులు**

**– వైసీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి**



దువ్వూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పగటిపూట తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయాలని తెలుపగా విద్యుత్ అధికారులు మాత్రం లోవోల్టేజీ కారణం చూపుతూ పగటిపూట ఏడు గంటలు,రాత్రిపూట రెండు గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పడం చాలా అన్యాయమని, ఒకే విడతగా పగలే 9 గంటలు రైతులకు విద్యుత్ సరఫరా చేయాలని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నుంచి రైతులకు ఉదయం ఏడు గంటలు రాత్రిపూట రెండు గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మార్చి, ఏప్రిల్ నెలలో రైతులకు పంట పొలాలకు నీరు కట్టుకునేందుకు చాలా అవసరమని, రాత్రి వేళల్లో పొలాల్లోకి వెళ్లాలంటే రైతులు విషపురుగులు ఉంటాయని భయపడుతున్నారని ఆయన అన్నారు. మార్చి నెల రాకముందే విద్యుత్ కరెంటు కోతలు విధిస్తుంటే మార్చి, ఏప్రిల్ నెలల్లో ఎలా ఉంటుందో అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పగటిపూట మాత్రమే 9 గంటలు విద్యుత్ సరఫరా ఇవ్వాలని శంకర్ రెడ్డి కోరారు. విద్యుత్ కోతల పై మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని శంకర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే రాబోయే రోజుల్లో రైతులతో కలిసి ఉద్యమ బాట పడుతామని ఆయన తెలియజేశారు.

## కోరికలు తీర్చే మహాతల్లి పాలేటమ్మ జాతర



కలికిరి మేజర్ న్యూస్: కోర్కెలు తీర్చే మహాతల్లి పాలేటమ్మ జాతర అంగరంగ వైభవంగా స్థానిక మండలంలోని పారపట్ల గ్రామపంచాయతీ కురవపల్లి నందు జరిగింది. ఈ సందర్భంగా కెంగన కల్పన ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్మించినటువంటి పాలేటమ్మ ఆలయం నందు ప్రతి ఏడు లాగానే ఈ సంవత్సరం కూడా మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు అర్చనలు , కుంకుమార్చన పూజలను నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. అనంతరం మంగళవారం రాత్రి చాందిని బండ్లతో, కోలాటాలతో,చెక్కభజనలతో విద్యుత్ దీపాలంకరణతో అంగరంగ వైభవంగా దేదీప్యమానంగా భక్తులకు కనువిందు కలిగేలా చాందిని బండ్లు తిప్పి దీలు బోనాలు మోసి, మొక్కుబడులు తీర్చుకోవడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కెంగన కుటుంబానికి ఇలవేల్పు దేవతగా భావిస్తామని పూర్వీకుల నుంచి కూడా భక్తి భావంతో ప్రతి ఏడు బోనాల మోసి మొక్కు తీర్చుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం నడివీధి గంగమ్మకు గ్రామమంతా దీలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెంగన పవన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, అంబువారి పల్లి కేశవ్ గౌడ్, శ్రావణ్ గౌడ్ ,చరణ్ గౌడ్, ముఖ్య అతిథులుగా సహకార బ్యాంకు చైర్మన్ నల్లారి చంద్రకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాలతి, రాజంపేట పార్లమెంట్ కుర్బా చైర్మన్ బదుకూరు జనార్ధన్ గౌడ్, రాజంపేట పార్లమెంట్ రజక సాధికారత అధ్యక్షుడు జ్ఞాన మూర్తి, బీసీ సీనియర్ నేత రవి యాదవ్, భారతం మురళి, నాయకులు మల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, హరినాథ్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికృపకు పాత్రులయ్యారు .

# నిఘా నీడలో ఇంటర్మీడియట్ పరీక్షలు

**– పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను ఎస్పీ ధీరజ్ కునుబిల్లి బుధవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. రాయచోటిలోని జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంతోపాటు,సంబేపల్లి మండలం ఎర్రగుంట్లలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.పరీక్షలు జరుగుతున్న తీరును, పోలీసు బందోబస్తును పరిశీలించి ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ ఖచ్చితంగా అమలు చేయాలని,అపరిచిత వ్యక్తులు,గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని ఆదేశించారు.జిరాక్స్ సెంటర్లను తప్పనిసరిగా మూసి ఉంచాలని,నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఎటువంటి భయం,ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు తీసుకున్నామని,మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి తావులేకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేలా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులకు,పరీక్షా సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు.ఈ తనిఖీల్లో ఎస్పీ వెంట రాయచోటి పట్టణ సీఐ బి.వి చలపతి,ఎస్ఐ విష్ణువర్ధన్,సంబేపల్లి ఎస్.ఐ రవికుమార్,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### పరీక్షలకు 15,632 మంది హాజరు

బుధవారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు జిల్లావ్యాప్తంగా 14,822 మంది హాజరైనట్లు డీఐఈఓ రవి తెలిపారు.ఓవరాల్ గా 15,632 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా,14,822 మంది హాజరు కాగా 810 మంది గైర్హాజరయ్యారు.జనరల్ విభాగంలో 14,340 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 13,714 మంది హాజరు కాగా,626 మంది గైర్హాజరయ్యారు.ఒకేషనల్ విభాగంలో 1,292 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 1,108 మంది హాజరు కాగా 184 మంది గైర్హాజరయ్యారు.

# ఫుడ్ బాస్కెట్ ప్రారంభానికి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం

కడప టౌన్, మేజర్ న్యూస్: వైఎస్సార్ కడప జిల్లా రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కార్యాలయంలో మార్చి 8న ప్రారంభించనున్న ఫుడ్ బాస్కెట్ కార్యక్రమం అమలుకు సంబంధించి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మూడు మండలాల నుంచి ఫుడ్ బాస్కెట్ కమిటీ సభ్యులు, ప్రకృతి వ్యవసాయం చేపడుతున్న రైతులు, అగ్రిగేటర్లు, ఎంట్రప్రెన్యూర్లు హాజరయ్యారు.

సమావేశంలో ఫుడ్ బాస్కెట్ కార్యక్రమం లక్ష్యాలు, ప్రాముఖ్యత,అమలు విధానంపై అధికారులు చేసిన వివరణ పాల్గొన్న వారికి అవగాహన కల్పించింది. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అవసరం, రైతులకు వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు, అలాగే రసాయన రహిత ఆహార ఉత్పత్తుల ప్రాధాన్యతపై వివరించారు. అనంతరం జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంటలు, అందుబాటులో ఉన్న వ్యవసాయ ఉత్పత్తులు, వాటి సేకరణ, సరఫరా, మార్కెటింగ్ అవకాశాలపై రైతులు, కమిటీ సభ్యులు, ఎంట్రప్రెన్యూర్లతో చర్చించారు. ఫుడ్ బాస్కెట్ కార్యక్రమం ద్వారా స్థానికంగా ఉత్పత్తి అయ్యే నాణ్యమైన



ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగదారులకు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వసంత కుమారి, హెల్త్ ,న్యూట్రిషన్ విభాగానికి చెందిన అరుణ, మార్కెటింగ్ విభాగం నేచురల్ ఫార్మింగ్ అసోసియేట్ శ్రీనాథ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కలుషిత నీటిని నివారిద్దాం పట్టణ ఆరోగ్యాన్ని కాపాడుకుందాం..

**– మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..**

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ వారు విడుదల చేస్తున్న బ్లూ వాటర్ పైప్ లైన్ కనెక్షన్ ఉన్న ప్రజలందరికీ ముఖ్య గమనిక పట్టణంలోని త్రాగునీటి శుభ్రత మరియు ప్రజల ఆరోగ్య రక్షణలో భాగంగా పురపాలక సంఘం ఈ క్రింది ఆదేశాలను జారీ చేస్తోంది అని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. పైప్ లైన్ క్రమబద్ధీకరణ మీ ఇంటి ఆవరణలో ఉన్న బ్లూ పైప్ లైన్ వాటర్ కనెక్షన్లను తక్షణమే అధికారులు సూచించిన విధంగా రెగ్యులర్ చేసుకోవాలి. పైపులను ఇంటి లోపలికి అమర్చుకోవడం డ్రైనేజీ కాలువలపై లేదా రోడ్డ మీద ఉన్న బ్లూ నీటి పైపులను వెంటనే తొలగించి, మీ ఇంటి ప్రహరీ గోడ లోపలికి అమర్చుకోవాలి.కలుషిత నీటి నివారణపైపులు బయట ఉండటం వల్ల మురుగు నీరు త్రాగునీటిలో కలిసి నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. దీనివల్ల టైఫాయిడ్, కలరా వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టిప్రజల సహకారంతో పట్టణాన్ని ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అన్నారు.మురుగు కాల్వల్లో పైపులను ఉంచడం వల్ల జరిగే వాటర్ కంటామినేషన్ ద్వారా మీ కుటుంబానికేకాకుండాపొరుగువారికి కూడా ఇబ్బందులు గురవుతారు అన్నారు. మునిసిపల్ ఆదేశాలు పాటించకపోతే కఠినచర్యలుఅధికారులు పర్యవేక్షించినప్పుడు ఎవరైనా పైపులను బయటే ఉంచినట్లు గమనిస్తే, నిబంధనల ప్రకారం ఆ కనెక్షన్లను తొలగించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.





## చలో విజయవాడ మహాధర్నాలో పాల్గొన్న మైదుకూరు ఎస్టీయు కార్యదర్శులు, ఉపాధ్యాయులు

మైదుకూరు మేజర్ న్యూస్: పిఆర్సి కమిటీ వేయాలని, ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న 4 డిఏ లు వెంటనే ఇవ్వాలని, సర్వీస్ ఉపాధ్యాయులకు టిఇటి రద్దు చేయాలని తదితర ఆర్థిక ,ఆర్థికేతర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలువునిచ్చి సమస్యల సాధనకు సమరశంఖాన్ని పూరించాలని విజయవాడ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన రాష్ట్ర స్థాయి మహా ధర్నా లో రాష్ట్రం నలుమూలల నుండి భారీగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తరలి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు నుండి ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి గోశెట్టి రామమోహన్,జిల్లా ఉపాధ్యక్షులు గంగారపు చంద్రశేఖర్,రీజినల్ కన్వీనర్ రమణయ్య ఎస్టీయునాయకులు ఈశ్వరయ్య, విజయ్ , నాగ రాజు, ప్రసాద్,రామ తీర్థ ప్రసాద్, సురేంద్ర నాయక్, రామ చంద్ర,వీరయ్య పాల్గొన్నారు.

## గుత్తి రెడ్డి వారి వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల:



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరులో బుధవారం ఉదయం డిఎస్ఆర్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్లో మంగంపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి అన్న కుమార్తె రిషితా రెడ్డి -- శశి భూషణ్ రెడ్డి వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లెం భరత్ కుమార్ రెడ్డి, సిడి నాగేంద్ర రఫీ బండారు మల్లికార్జున పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ : ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 27 వ తేదీ శుక్రవారం స్వామి వివేకానంద ఇన్స్టిట్యూట్ మరియు యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ప్రధానంగా నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దిశగా యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మరియు ప్రముఖ కంపెనీలలో నేరుగా ఇంటర్వ్యూలు పొందే అవకాశాన్ని కల్పించేందుకే జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రధానంగా ఈ జాబ్ మేళాలో ప్రముఖ ఎంఎన్సి ఐటీ కంపెనీలు క్యాప్ జెమినీ, వెల్స్ ఫార్గో, కాన్సెంట్రిక్స్, మరియు ఫార్మా కంపెనీలు డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్, భారత్ బయోటెక్, మరియు నాన్ ఐటీ కంపెనీలు కియా మోటార్స్, టాటా టెక్నాలజీస్, అలోరిక, ఎస్బిఐ యాక్సిస్ బ్యాంక్ వీటితోపాటు ఏడు ప్రముఖ కంపెనీల హెచ్ఆర్ లు పాల్గొని ఉద్యోగ ఎంపికలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కంపెనీలలో ఎంపికైన అభ్యర్థులకు మూడు నుండి ఐదు లక్షల వరకు వార్షిక ఆదాయం ఉంటుందని కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ సురేంద్ర తెలిపారు 2021 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు డిగ్రీ అర్హత పొందిన ఇంజనీరింగ్ ఇంటర్ ఫార్మసీ విద్యార్థినీ విద్యార్థులు తమ బయోడేటా తో పాటు విద్యార్హత సర్టిఫికెట్ మరియు ఆధార్ ధ్రువపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ తెలిపారు. ఈనెల 27 శుక్రవారం ఉదయం 9 గంటలకు జరిగే జాబ్ మేళాలో ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంతాల అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి కో- డైరెక్టర్ శైలుష తెలిపారు.

# పేదలకు విద్య అందాలంటే ఊరి బడి ఉండాల్సిందే.!

## - ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే యుటిఎఫ్ లక్ష్యం..

## - యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : పేదలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందాలంటే ఊరి బడి ఉండాల్సిందేనని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కడప నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి అధ్యక్షతన జరిగిన "ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం"అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభి వృద్ధికి పాటుపడుతూ, విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా ప్రమాదపుటంచుల్లోకి నెట్టి వేయబడ్డాయని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు తీరా గద్దినెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. గతంలో వైసిపి ప్రభుత్వం 117 జీవోను ప్రవేశపెట్టి, పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. అప్పటి ప్రతిపక్ష హోదాలో వైసీపీ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా తప్పు పట్టిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం, తాము అధికారంలోకి రాగానే జీవో 117 ను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత జీవో 117 స్థానంలో జీవో 20 ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం మార్పు లేదన్నారు. పాలకవర్గాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకునేందుకు ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నారన్నారు. వివిధ యాప్ల పేరుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేయడంలో పాలకవ ర్గాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ లాంటి సంస్థల ఆదేశాల మేరకే ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నారని విమర్శించా రు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు విద్య అందకుండా చేస్తూ మరోవైపు ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లోకి తరలి వెళ్లేందుకు మార్గం సుగమం చేస్తున్నారన్నారు. సాల్ట్ పథకం అమలులో భాగంగా ప్రపంచ బ్యాంకు నుండి 1750 కోట్లు అప్పు తీసుకున్న ప్రభుత్వం వారితో చేసుకున్న ఒప్పందం మేరకు ప్రభుత్వ పాఠశాలలను, ఉపాధ్యాయులను కుదిం చేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. అందులో భాగంగానే సాక్షాత్తు విద్యాశాఖ కమిషనర్ రాష్ట్రంలోని ఉన్న 43 వేల పాఠశాలల నుండి 11 వేల పాఠశాలను కుదిస్తామని ప్రకటించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,70,000 ఉపాధ్యాయ పోస్టులను 1,10,000 పోస్టులకు కుదించేందుకు ఆలోచన చేస్తున్నారన్నారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్య పరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందకుండా చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం నాడు-నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలలను ముస్తాబు చేసిందని, కానీ బోధనేతర కార్యక్రమాల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తూ, మరోపక్క ప్రభుత్వ విద్యా రంగంపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో 17వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని, 2020 నాటికి ప్రభుత్వ పాఠశాలలో 46 లక్షల మంది విద్యార్థులు కొనసాగుతుండగా 2025 నాటికి 31.50 లక్షల మందికి మంది మాత్రమే ఉన్నారని, ప్రస్తుతానికి ఆ సంఖ్య 29.30 లక్షల మందికి పడిపోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగకుండా కుట్రలు చేస్తూ, మరోపక్క ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య తగ్గిపోవటానికి ఉపాధ్యాయులే కారకులని చిత్రీకరించేందుకు పాలకుల ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోకపోతే, పేదలకు ప్రభుత్వ విద్య దూరమయ్యే ప్రమాదముందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి మాసం నుండే ప్రభుత్వ బడుల్లో ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా నాలుగు దశలుగా నిర్వహించాలని, నిర్ణయించామని ఆ మేరకు మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో ప్రాంతీయ సదస్సులు నిర్వహించామని, రెండవ దశలో మండల స్థాయి సమావేశాలు, మూడవ దశలో ఇంటింటి ప్రచారం చేపట్టను న్నామని, నాలుగవ దశలో ప్రజా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాన్ని యుటిఎఫ్ భుజానికెత్తుకొని ముందుకు వెళ్తున్నా పాలకుల నుండి ఎలాంటి ప్రోత్సాహం లేదన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకు నేందుకు యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు పాఠశాలల్లో ఉదయం ఒక గంటపాటు, సాయంత్రం ఒక గంటపాటు అదనంగా పనిచేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భం గా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు బి.రాజశేఖర్ రాహుల్, యుటిఎఫ్ జిల్లా జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు. జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహమ్మద్, జి.గోపీనాథ్, ఎ.డి.దేవ దత్తం, డి.సుబ్బారావు, జె.వి.సుబ్బారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌వేర్ నుండి ఉపాధ్యాయుని వర ప్రసాద్



నందలూరు మేజర్ న్యూస్: ప్రస్తుత ప్రపంచంలో విద్యను అభ్యసించిన తర్వాత తాను అత్యధిక జీతాలు కలిగిన ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరుకునేవారు కొందరైతే లక్షల జీవితాలు అర్జిస్తున్న పదిమందికి విద్యను అందించాలని నేపథ్యంతో సాఫ్ట్వేర్ రంగాన్ని వదిలి ఉపాధ్యాయునిగా మండలంలో ఎంతోమంది విద్యార్థులను జాతీయ విద్యా రంగ పోటీలలో సత్తా చాటేలా చేసిన వ్యక్తి అనుపల్లి వరప్రసాద్. తన కుటుంబం లో తండ్రి అనుపల్లి పుల్లయ్య అంటే మండలంలోని పేరు మోసిన ఉపాధ్యాయునిగా గుర్తింపు ఉంది అతని పెద్ద కుమారుడే అనుపల్లి వరప్రసాద్. చదువు రీత్యా బీటెక్ చేసి పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలో టీం లీడర్ గా ఉద్యోగం చేస్తున్న ఏదో కొరతగా ఉందంటూ ప్రస్తుతం మండలంలోని చాలా పాఠశాలల్లో పార్ట్ టైం టీచర్ గా విద్యార్థులకు ఎన్నో శాస్త్ర పరిజ్ఞానాలను అందిస్తూ తనదైన శైలిలో బోధన సాగిస్తున్నారు అందులో భాగంగా నేడు టంగుటూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తనదైన శైలిలో విద్య అభ్యసించడంలో మెలకువలు నేర్పించారు.బుధవారం 22 మంద విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ చాన్ భాష, మస్తానల్లి , రజిని తదితరులు పాల్గొన్నారు.



## కె.జి.బి.వి విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**- హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్ వెల్లడి**

**- ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందుకు కదలాలని సూచన**

పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,సిద్దవరం కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం నందు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో తమ సంస్థ సభ్యుడు పవన్ పుట్టినరోజు సందర్భంగా 40 మంది విద్యార్థినులకు పదవ తరగతి పరీక్షల కిట్స్ అందించారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతోపాటు పదవ తరగతి పరీక్షలు ఒత్తిడికిలోని కాకుండా పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభతో ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ రాణికుమారి,ఉపాధ్యాయులు లావణ్య,పార్వతి,సాయి స్నేహ,రెడ్డెమ్మ,అశ్విని,ఆది లక్ష్మీ,జయలక్ష్మీ,హెల్పింగ్ మైండ్స్ సంస్థ సభ్యులు పవన్,అమీన్,అర్షద్,అర్షియా,సైషావలి,రాబియా పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయడంలో చంద్రబాబు సర్కార్ విఫలం

**- నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు**

**- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఎక్కడ బాబు!**



పులివెందుల మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ప్రతిపక్షనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల రెండు రోజులు పర్యటనలో భాగంగా బుధవారం మార్కాపురంలోని వైఎస్ జగన్ క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని అబద్ధపు హామీ ఇచ్చారన్నారు. లక్షల మంది నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్నారు.. కానీ ఇప్పటివరకు 50 మంది కూడా పింఛన్ పంపిణీ చేయలేదన్నారు. రాష్ట్రంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కూటమి ప్రభుత్వం ఏమాత్రం రైతులను పట్టించుకోవడం లేదన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూడా కూటమి ప్రభుత్వానికి కనిపించడం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన సాగుతున్నాయని, ఏమాత్రం బాధ్యత లేని ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం తయారైందన్నారు. ముందుగా జగన్ క్యాంప్ కార్యాలయంలో ప్రజలందరూ ఆయనను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. రాబోయే రోజులు మనవేనని అందరూ ఓపిగ్గా ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

**- ఘనస్వాగతం పలికిన నిస్సార్ అహ్మద్,వైసీపీ శ్రేణులు**

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మదనపల్లె నియోజకవర్గం, రామసముద్రం మండలం,మినికి పంచాయతీ గోకుల్ ఫంక్షన్ హాల్ నందు వైఎస్ఆర్సిపి నాయకులు కె.సుబ్రహ్మణ్యం రెడ్డి కుమారుడు సందీప్ రెడ్డి మరియు మనీషాల వివాహం వైభవంగా జరిగింది.కె.సుబ్రహ్మణ్యం రెడ్డి ఆత్మీయ ఆహ్వానం మేరకు ఈ వివాహానికి మాజీ మంత్రి,పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ముందుగా మాజీ మంత్రి పెద్దిరెడ్డికి మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు.ఇందులో భాగంగా పార్టీ నాయకులు,కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.కూటమి ప్రభుత్వంపై ప్రజలు పూర్తి అసంతృప్తి ఉన్నారని,వారి వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కేశవ రెడ్డి,సీహెచ్ రామచంద్రా రెడ్డి,మజ్జిగ కేశవ యాదవ్,ముడి నాగార్జున నాయుని వారు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు వేతనం పెంచే వరకు ఉద్యమం సిఐటియు హెచ్చరిక



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : అంగనవాడి టీచర్లకు,కనీస వేతనం 26 వేలు ఆయాలకు, 20 వేలు పెంచాలని, పెండింగ్ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్ గా మార్చాలని, చట్టబద్ధమైన గ్రాట్యూటీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ,తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద, పెద్ద ఎత్తున, సిఐటియు ఆధ్వర్యంలో, నిరాహార దీక్షలు ప్రారంభమైనాయి. గత ప్రభుత్వంలో, అంగన్వాడి ఆందోళనకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కుప్పం లో జరిగిన అంగన్వాడి ధర్నాలో పాల్గొని మద్దతు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా, వేతనాలు పెంచలేదన్నారు. ధర్నాలోఐ సి డి ఎస్ కి బడ్జెట్ అంగన్వాడీలకు వేతనం పెంచకపోవడం దారుణం అన్నారు. వేతనాలు పెంచే వరకు, ఉద్యమం ఆపేది లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంగన్వాడీలకు తీవ్రమైన అన్యాయం చేసింది స్త్రీ శిశు సంక్షేమ శాఖకు కేవలం 4259లో కోట్లు కేటాయించారు ప్రస్తుతం అవసరాలకు ఈ బడ్జెట్ కేటాయింపు సక్రమంగా లేదన్నారు పౌష్టికమైనటువంటి ఆహారానికి కూడా ఈ బడ్జెట్ సరిపోదన్నారు. అంగనవాడీలకు పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని 42 రోజులు చారిత్రాత్మకమైనటువంటి సమ్మెను నిర్వహించారు. రాష్ట్రంలో మరో 1810 మినీ సెంటర్లో క్వాలిఫై లేదని మెయిన్ సెంటర్ గా మార్చకపోవడం అన్యాయం అన్నారు.2024 లో మార్చిలో అంగన్వాడీలకు గ్రాడ్యుటి,అమలు చేస్తామని జీవో నెంబర్ 8 ఇచ్చారు అయితే నేటికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చట్టాన్ని అమలు చేయడానికి గైడ్లైన్స్ మాత్రం రూపొందించకపోవడం దుర్మార్గమన్నారు. .2025లో డిసెంబర్ తర్వాత కొంతమందిని కూడా రిటైర్మెంట్ అయ్యారు మరి కొంతమంది సర్వీస్ లో ఉండి చనిపోయారు వారికి ఎటువంటి బెనిఫిట్ రాలేదన్నారు, రూరల్ లో ఉన్న అంగన్వాడీ వర్కర్లకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కాకపోవడం బాధాకరమన్నారు.సంక్షేమ పథకాలు అన్నిటినీ అమలు చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, తిరుపతి జిల్లా అధ్యక్షురాలు, నీలిమ, మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి, సాయి లక్ష్మి, ఐఎఫ్టియు, జిల్లా నాయకులు హరికృష్ణ, ఏఐటీయూసీ నాయకులు, సంఘీభావం ప్రకటించారు. అంగన్వాడి సిఐటియు నాయకులు,ప్రాజెక్టు అధ్యక్షురాలు, రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాధా, కోశాధికారి పద్మ, వనజ కుమారి, వసంత, సుధామణి, లీలావతి, తిరుపతి సిఐటియు నాయకులు హరి,బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.